




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 299 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 5 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :299 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 5 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది.

చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## నైపుణ్యం పోర్టల్... ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం

- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు
- సెప్టెంబర్ 1 నాటికి 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణ
- ఐటీఐల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.600 కోట్ల నిధులు కేటాయింపు
- విదేశీ ఉద్యోగాల కోసం దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని సూచన
- పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ తయారయ్యేలా ఏర్పాట్లు



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సింగిల్ ప్లాట్ ఫామ్ 'నైపుణ్యం పోర్టల్'ను సెప్టెంబర్ లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో..

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

- విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ
- తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా
- ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్

వివరాలు 2లో..



## ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దన్న బొత్స
- కేసులు, బెదిరింపులకు భయపడబోమని వ్యాఖ్య
- ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూడటం సరికాదన్న బొత్స

వివరాలు 2లో..




# శ్రద్ధాంజలి



మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీ డా॥ కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) గారు
వ్యవస్థాపకులు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్
మరియు సీనియర్ పాత్రికేయులు

స్కాన్ ఫర్ లొకేషన్

ఇట్లు

భార్య : శ్రీమతి కంచర్ల ధనలక్ష్మి

కుమారులు

డా॥ కంచర్ల విజయ్ శ్రీనివాస్
డైరెక్టర్
ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్,
కందుకూరు

డా॥ కంచర్ల శ్రీకాంత్
ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు
పొలిటికల్ ఛైర్మన్, కుప్పం ఏరియా
డెవలప్మెంట్ అథారిటీ (కె.ఏ.డి.ఏ)

మరియు కుటుంబసభ్యులు

సెల్ : 9989385555, 7093283999, 7093284999

పెద్దకర్మ : తేది : 5-07-2025 శనివారం ఉదయం 10.00 గంటల నుండి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, కనిగిరి రోడ్, కందుకూరు, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా. నందు జరుగును కావున తెలియజేయడమైనది.

## ఎడిటర్ వ్యూ

# జగన్ డైరీలో చోటు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ముందుగానే టిక్కెట్లు ఖరారు చేసే పనిలో ఉన్నారని తెలిసింది. ముందుగా నియోజకవర్గాలకు టిక్కెట్లు ఖరారు చేస్తే వారు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని భావిస్తున్నారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జులుగా ఉన్న వారు ఇప్పటి నుంచే పనిచేసి జనంలోకి వెళ్లగలిగితే కొంత వరకూ అడ్వాంటేజీ ఉంటుందని భావిస్తున్నారు. అందుకే 175 నియోజకవర్గాల్లో దాదాపు వంద నియోజకవర్గాలకు అభ్యర్థులను నాలుగేళ్ల ముందు ఖరారు చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రత్యర్థి ఎవరన్నది సంబంధం లేకుండా వారు పార్టీ కోసం పనిచేసుకు వెళ్లాలంటే వారికి నాలుగేళ్ల కాలం పడుతుందని భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

**ముందే ఎన్నికలు వస్తాయని...**

ముఖ్యంగా జమిలి ఎన్నికలు సాధారణ ఎన్నికలకు ఏడాది ముందే వస్తాయని భావిస్తున్నారు. అంటే 2027 ఎండింగ్ లో కాని, 2028లో కానీ ఎన్నికలు జరిగే అవకాశముందని భావించి జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీలో గతంలో వారసులకు టిక్కెట్లు ఇచ్చి తప్పిదం చేశామని, ఈసారి అలా కాకుండా సీనియర్ నేతలకు మాత్రమే తిరిగి పోటీ చేయించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. వారసులను వచ్చే ఎన్నికల్లో పక్కన పెట్టాలని జగన్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు కొందరికి ఇప్పటికే జగన్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో మీరు పనిచేసుకుంటూ వెళ్లమని చెప్పినట్లు తెలిసింది. ఉదాహరణకు అంబటి రాంబాబుకు గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పదవి ఇవ్వడం కూడా అందులో భాగమేనంటున్నారు.

**పాత నియోజకవర్గాలకే...**

సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి మరెవరినైనా పోటీ చేయించాలని భావిస్తున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చిన వారికి కూడా సొంత నియోజకవర్గాలను కేటాయించాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే వాటిని మాత్రం కేటాయించరట. ఉదాహరణకు గత ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి ఆదిమూలం సురేష్ ను కొండపికి పంపారు. అయితే అక్కడ వైసీపీ గెలవడంతో సురేష్ ను తిరిగి సంతనూతలపాడు నియోజకవర్గానికి పంపాలని నిర్ణయించారు. మిగిలిన వారంతా వారి సొంత నియోజకవర్గాలకు వెళ్లిపోయేందుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం బట్టి తెలుస్తోంది.

**వివిధ కేసుల్లో ఉన్న వారు...**

మరొక వైపు వివిధ కేసుల్లో అక్రమంగా అరెస్టయిన వారికి టిక్కెట్లను ఇప్పటికే ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. గన్నవరం నుంచి వల్లభనేని వంశీ, మచిలీపట్నం నుంచి పేర్నినాని, గుడివాడ నుంచి కొడాలి నాని, దెందులూరు నుంచి అబ్బయ్య చౌదరి, తాడికొండ నుంచి నందిగం సురేష్, సర్వేపల్లి నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాచర్ల నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, చిలకలూరిపేట నుంచి విడదల రజని, తాడిపత్రి నుంచి పెద్దారెడ్డి, రాప్తాడు నుంచి తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ధర్మవరం నుంచి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వంటి వారి పేర్లకు ఇప్పటికే ఓకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అక్రమ కేసుల్లో అరెస్టయిన వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కూడా జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద నాలుగేళ్ల ముందే జగన్ టిక్కెట్లపై ఫోకస్ పెట్టడంతో ఇక ఫ్యాన్ పార్టీలో కొంత సందడి మొదలయిందంటున్నారు.

# నైపుణ్యం పోర్టల్... ఉద్యోగాల కల్పనకు మిషన్ మోడ్ తో తీసుకెళతాం

ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్ ను ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించారు. ఇందులో 90 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 1 నాటికి నైపుణ్యం పోర్టల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నైపుణ్యం పోర్టల్ ను తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్ లో ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్ గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా పోర్టల్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే స్కిల్ అసెస్ మెంట్, అన్ని కంపెనీల్లోని ఖాళీగా ఉన్న ఉద్యోగాల అవకాశాలను యువతకు తెలియజేసి తగిన నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర సమాచార సేకరణకు వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని క్లస్టర్ల వారీగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే అంశంపై అధికారులు మంత్రికి వివరించారు.

**మంత్రి లోకేశ్ కృషితో ఐటీఐల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించిన కేంద్రం**

ఇటీవల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు కేటాయించడం జరిగిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఓమ్ క్యాప్ విభాగంపైనా సమావేశంలో చర్చించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సూచించారు.

ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి

ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, తమను బెదిరింపులతో, కేసులతో భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళతామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయకపోవడం ప్రజలను వంచించడమేనని ఆరోపించారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని బొత్స హితవు పలికారు. ఇటువంటి వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గొంతును నొక్కాలని చూడటం సరికాదని తెలిపారు.

## చైనాలో శాకాహారం దొరకదా? భారతీయుడి వీడియోతో వాస్తవాలు వెల్లడి!



చైనా అనగానే చాలామందికి పాములు, తేళ్లు, పట్టు పురుగులు, చికెన్ కాళ్లు వంటి వింత ఆహార పదార్థాలే గుర్తుకొస్తాయి. అక్కడి ఆహారపు అలవాట్లపై ఇంటర్నెట్‌లో ఎన్నో వీడియోలు వైరల్ కావడంతో, ఆ దేశంలో శాకాహారులు బతకడం చాలా కష్టమనే అభిప్రాయం చాలామందిలో బలంగా నాటుకుపోయింది. అయితే, ఈ అపోహలన్నింటినీ పటాపంచలు చేస్తూ, చైనాలో నివసిస్తున్న ఓ భారతీయ యువకుడు అక్కడి వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టారు. చైనా శాకాహారులకు పీడకల కాదు, అదొక స్వర్గధామం అని ఆయన తన వీడియో ద్వారా నిరూపించారు. చైనాలోని గ్వాంగ్‌జౌలో నివసిస్తున్న అథర్వ మహేశ్వరి అనే భారతీయ యూట్యూబర్ ఇటీవల ఒక వీడియోను పంచుకున్నారు. "చైనా శాకాహారులకు నరకం లాంటిదా? ఈ అపోహలను తొలగించడానికే నేనున్నాను" అనే క్యాప్షన్‌తో ఆయన ఈ వీడియోను పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా, ఆయన కున్మింగ్ నగరంలోని ఒక అతిపెద్ద, సందడిగా ఉండే కూరగాయల మార్కెట్‌కు ప్రేక్షకులను తీసుకెళ్లారు. ఆ మార్కెట్‌ను చూశాక, చైనాపై ఉన్న అభిప్రాయం పూర్తిగా మారిపోవడం ఖాయం. "చైనా ఆహారం అంటే అంతా మాంసాహారమేనన్న అపోహలను మర్చిపోండి. భారత్‌లోని ఎన్నో మార్కెట్ల కంటే ఇక్కడ ఎక్కువ రకాల కూరగాయలు అందుబాటులో ఉన్నాయి. ఇది నిజంగా శాకాహారులకు స్వర్గధామం" అని అథర్వ ఆ వీడియోలో వివరించారు. ఆ మార్కెట్‌లో మనకు తెలిసిన ఆస్పరాగస్, కాకరకాయ, సొరకాయ, ఉల్లికాడలు, స్వీట్ కార్న్, క్యారెట్, అల్లం, వెల్లుల్లి, బెండకాయ, వంకాయ వంటి కూరగాయలతో పాటు బోక్ చోయ్, గై లాన్, తామర తూడు, వెదురు చిగుళ్లు వంటి ప్రత్యేకమైనవి కూడా కుప్పలు తెప్పలుగా కనిపించాయి. ముఖ్యంగా షిటేక్, ఎనోకి, వుడ్ ఇయర్ వంటి డజన్ల కొద్దీ పుట్టగొడుగుల రకాలు అక్కడ అందుబాటులో ఉన్నాయి. కూరగాయలే కాకుండా, ఆ మార్కెట్‌లోని పండ్ల విభాగం కూడా ఎంతో ఆశ్చర్యపరిచింది. అరటిపండ్లు, జామ, పుచ్చకాయ, నారింజ, పీచెస్, లీచీ, మామిడి, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఎన్నో రకాల తాజా పండ్లు తక్కువ ధరలకే లభిస్తున్న దృశ్యాలను ఆయన చూపించారు. ఈ వీడియో, చైనా ఆహార సంస్కృతిపై ఉన్న అపోహలను తొలగిస్తూ ఒక సరికొత్త కోణాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. భవిష్యత్తులో చైనాకు వెళ్లాలనుకునే శాకాహారులకు ఈ వీడియో ఎంతో భరోసానిస్తోంది.

# తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది.

ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.

## దమ్ముంటే బ్రాహ్మణ సంక్షేమంపై చర్చకు రావాలి: వైసీపీ నేతలకు బుచ్చి రాంప్రసాద్ సవాల్




బ్రాహ్మణులకు ఏ ప్రభుత్వం మేలు చేసిందో బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా? అని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. గత ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణులకు ఒరగబెట్టిందేమీ లేకపోగా, పవిత్ర దేవాలయాలపై దాడులు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధి, బ్రాహ్మణుల సంక్షేమం జరుగుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**వైసీపీ పాలనలో దేవాలయాలపై కుట్రలు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై వ్యవస్థీకృతంగా దాడులు జరిగాయని బుచ్చిరాంప్రసాద్ ఆరోపించారు. "శ్రీశైలం ప్రసాదంలో వారే బొద్దింకలు పెట్టి గొడవ చేశారు. విజయవాడ దుర్గమ్మ ప్రసాదంలో మేకుల పేరుతో రచ్చ చేశారు. తిరుమల క్యూలైన్లలో గొడవలు సృష్టించి దొరికిన వ్యక్తి వైసీపీ కార్యకర్త బొద్దిలి అచ్చారావు అని విచారణలో తేలింది. ఇవన్నీ దేవాలయాల ప్రతిష్ఠను దిగజార్చే కుట్రలో భాగమే" అని అన్నారు. రామతీర్థంలో రాములవారి విగ్రహంపై దాడి, అంతర్వేదిలో రథం దహనం, దుర్గమ్మ వెండి సింహాల అపహరణ వంటి ఘటనలను ఆయన గుర్తుచేశారు. "వైసీపీ నాయకులు దుర్గమ్మ చెంత దుర్మార్గాలు, అప్పన్న చెంత అరాచకాలు, మల్లన్న వద్ద మూర?పు పనులు చేశారు. వారి పాపాలు పండే ఈ ఎన్నికల్లో ప్రజలు చాచి కొట్టినా వారికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. 2019 మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమం అనే మాటే లేదని, ధూపదీప నైవేద్యాల నిధులు పెంచుతామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.

**బ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలన్నరలోనే బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని బుచ్చిరాంప్రసాద్ వివరించారు. "బ్రాహ్మణ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ. 340 కోట్లు కేటాయించాం. ధూపదీప నైవేద్యం పథకం కింద 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాలకు నెలకు రూ. 10 వేలు, 50 వేల పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లోని అర్చకులకు రూ. 15 వేల గౌరవ వేతనం ఇచ్చేందుకు జీవో విడుదల చేశాం" అని తెలిపారు.

వేదం చదివే ప్రతి విద్యార్థికి రూ. 3 వేల చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నామని, అపరకర్మలు చేసే వారి కోసం ప్రతి నియోజకవర్గంలో ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు, ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులతో పాటు నాయి బ్రాహ్మణులకు కూడా సభ్యత్వం కల్పించే ప్రక్రియ మొదలైందని స్పష్టం చేశారు. పురోహితులు, వంట బ్రాహ్మణులను కులవృత్తుల కింద గుర్తించాలని ముఖ్యమంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై జరిగిన దాడులపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆలయాల జోలికి రావొద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే, భవిష్యత్తులో ప్రస్తుతం ఉన్న 11 సీట్లు కూడా దక్కవని బుచ్చిరాంప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు.

## పుణే రేప్ కేసులో భారీ ట్విస్ట్.. కొరియర్ బాయ్ కాదు, అతడు స్నేహితుడే!

పుణేలో ఓ ఐటీ ఉద్యోగినిపై జరిగిన అత్యాచారం కేసు అనూహ్య మలుపు తిరిగింది. కొరియర్ డెలివరీ ఏజెంట్ ముసుగులో ఓ అపరిచితుడు తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ యువతి చేసిన ఫిర్యాదులో నిజం లేదని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితుడిగా అనుమానిస్తున్న వ్యక్తి అపరిచితుడు కాదని, ఆమెకు కొన్నేళ్లుగా తెలిసిన స్నేహితుడేనని పోలీసులు శుక్రవారం వెల్లడించారు. అంతేకాకుండా, బెదిరింపులకు సంబంధించిన కీలక సాక్ష్యాలను బాధితురాలే స్వయంగా సృష్టించినట్టు గుర్తించామని చెప్పడం సంచలనం రేపుతోంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పుణే పోలీస్ కమిషనర్ అమితేశ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. "నిందితుడిగా అదుపులోకి తీసుకున్న వ్యక్తి, బాధితురాలు గత కొన్నేళ్లుగా ఒకరికొకరు తెలుసు" అని ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం కొంధ్వా ప్రాంతంలోని తన ఫ్లాట్‌లో ఒంటరిగా ఉన్నప్పుడు కొరియర్ ఏజెంట్ రూపంలో వచ్చిన వ్యక్తి తనపై అత్యాచారం చేశాడని, ఆ తర్వాత తాను స్పృహ కోల్పోయానని 22 ఏళ్ల యువతి ఫిర్యాదు చేసింది. నిందితుడు వెళుతూ వెళుతూ తన ఫోన్‌లోనే సెల్ఫీ తీసుకున్నాడని, అందులో తన వీపు, నిందితుడి ముఖంలో కొంత భాగం కనిపిస్తోందని ఆమె పోలీసులకు చెప్పింది. ఘటన గురించి ఎవరికైనా చెబితే ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానంటూ తన ఫోన్‌లోనే ఓ బెదిరింపు మెసేజ్ కూడా టైప్ చేసి వదిలి వెళ్లాడని ఫిర్యాదులో పేర్కొంది.

అయితే, ఉన్నత విద్యావంతుడైన అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. బెదిరింపు సెల్ఫీని యువతే స్వయంగా తీసిందని, అందులో నిందితుడి ముఖం స్పష్టంగా కనబడుతుండగా దాన్ని ఎడిట్ చేసిందని పోలీసులు కనుగొన్నారు. బెదిరింపు సందేశాన్ని కూడా ఆమే టైప్ చేసుకుందని తేల్చారు. ఆమెను స్పృహ తప్పేలా చేయడానికి ఎలాంటి రసాయన స్ప్రే ఉపయోగించలేదని కమిషనర్ స్పష్టం చేశారు. "యువతి ఎందుకు ఇలాంటి ఆరోపణలు చేసిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం ఆమె మానసిక పరిస్థితి సరిగా లేదు. అత్యాచారం జరిగిందా లేదా అనే అంశంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది" అని అమితేశ్ కుమార్ వివరించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 04 :** కూటమి ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా మండలంలోని చెముడులంకలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలు వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తూ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టేందుకు, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన శక్తి యుక్తులను ధారబోస్తున్నారన్నారు. ఎన్నికల హామీలు అమలుతో పాటు అన్న క్యాంటీన్లు, దీపం పథకం ప్రారంభించామని, రూ. 3 వేలు ఉన్న పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.1000 పెంచితే మా ప్రభుత్వం ఒకేసారి రూ.1000 పెంచి ఇస్తున్నట్లు తెలిపారు.



# జగనన్న కాలనీకి సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేయండి

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 :** జగ్గంపేట జగనన్న కాలనీలో సరైన రోడ్డు సదుపాయం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని జగ్గంపేట నియోజకవర్గం బహుజన్ సమాజ పార్టీ ఇంచార్జ్ మరియు కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీ వాసులు రాకపోకలకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఎన్నాళ్ళు ఈ అవస్థలు అని గగ్గోలు పెడుతున్నారన్నారు. కాలనీవాసులు ఎటుపక్క నుంచి వెళ్లాలన్న వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో గొప్పగా ఒక సంవత్సర పాలన లో ఎంతో సంక్షేమం చేసామని చెప్పుకుంటుంది కానీ జగనన్న కాలనీలో అభివృద్ధిని వదిలేసారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# జేఎన్టీయూ కాకినాడ 11వ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్







**కాకినాడ, జూలై 4 పెన్ పవర్ :** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ), కాకినాడ 11వ స్నాతకోత్సవంలో శుక్రవారం గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన గవర్నర్ కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ జి. బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, జేఎన్టీయూ వైస్ చాన్సలర్ డా. సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ట్రైనీ కలెక్టర్ మానీషా, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి గవర్నర్ జేఎన్టీయూ అతిథి గృహానికి చేరుకుని, మధ్యాహ్నం 3 గంటలకు యూనివర్సిటీ అలుమినీ హాలులో జరిగిన 11వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్‌తో ఇంటింటికి తాగునీరు

## రూ.4 కోట్లతో నిర్మించిన కుళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** గ్రామీణ ప్రాంత ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తుందని పి.గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రూ. 4కోట్లతో నిర్మించిన జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు కులాయిలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచవరం పరిధిలోని రెండు దశలలో సమగ్ర రక్షిత మంచినీరు పనులు చేపట్టడం జరిగిందని పోతాయిలంక, కోఠి వారిఅగ్రహారం, నాగాబత్తులవారిపాలెం, అంబాజీపేట, మాచవరం ప్రాంతాలకు మొదటిదశలో రూ.4కోట్లతో పనులు పూర్తిస్థాయిలో జరిగాయని నేడు ప్రారంభించుకున్నామన్నారు.

రెండవ దశలో పంచాయతీ పరిధిలోని పూర్తిస్థాయిలో ప్రతీ ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. గతం లో కామయ్యకోడు చెరువుకు భూములను యిచ్చిన రైతులను, కృషిచేసిన గ్రామస్తులను కొనియాడారు. మరో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి, కామయ్యకోడు చెరువు చుట్టూ రక్షణ చర్యలకు నిధులు మంజూరు కు కృషిచేస్తానని అన్నారు. అంతకుముందు తాగునీటి కుళాయిని, శిలాఫలకం ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, నామన రాంబాబు, గుత్తేదారులను గ్రామస్తులు శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, నామన రాంబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, చిట్టూరి శ్రీ నివాస్, ఎమ్ పిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రవీంద్ర, జేఈ లు కళ్యాణచక్రవర్తి, జయశ్రీ, కూటమి నాయకులు గణపతి వీరరాఘవులు, నాగాబత్తుల సుబ్బారావు, మేడిది శ్రీ నివాసరావు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, అరిగెల బలరామమూర్తి, సుంకర నాయుడు, రవణం రాము, మట్టపర్తి సాంబశివరావు, మేడిది శ్రీ ను, ఎమ్.పి.టిసిలు, వార్డు మెంబర్లు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోటల్‌లో వెంకటేశ్వర బొమ్మ పెట్టుకుంటే తప్పేంటి?







- హోటల్స్, వైన్ షాప్స్, లాడ్జిలు తదితర దుకాణాలకు వెంకటేశ్వరస్వామి పేరు
- అప్పుడు కలగని ఇబ్బంది ఇప్పుడెందుకు
- మల్లేపల్లి రాయుడుగారి హోటల్‌పై వెల్లువెత్తుతున్న భిన్నాభిప్రాయాలు
- దేవుడిని కించపరచడంలేదని స్పష్టం చేస్తున్న హోటల్ యాజమాన్యం

**జగ్గంపేట(గండేపల్లి) , పెన్ పవర్, జూలై 4 :** సాధారణంగా ఏదైనా కొత్త దుకాణం పెట్టుకుంటే యాజమాన్యం ముందుగా దేవుని చిత్రపటాలు ఉంచి పూజ చేసి ప్రారంభిస్తారు. ఇంకొందరు దేవుని విగ్రహాలు పెద్దగా ఆకర్షణీయంగా వారి దుకాణాల్లో పెట్టుకుని రోజూ పూజిస్తారు. అది హోటల్ అయినా లాడ్జి అయినా ఇంకే దుకాణమైనా సరే. అంతెందుకు వైన్ షాప్స్, మటన్, చికెన్ షాపులకు సైతం దేవుని పేర్లు పెట్టుకోవడం పరిపాటి. అంత మాత్రాన వారంతా దేవున్ని కించపరిచినట్లు కాదు కదా. దేవుని మీద నమ్మకంతోనే వారి వ్యాపారాలు బాగా జరగాలని షాపులకు పేర్లు, షాపుల్లో బొమ్మలు, పటాలు నిలుపుతారు. ఇప్పటి వరకు దీనిపై ఎక్కడా ఇబ్బంది కలగలేదు. అయితే తాజాగా జగ్గంపేట నియోజకవర్గంలో రాజమండ్రి నుంచి వైజాగ్ వెళ్లే జాతీయరహదారిలో గండేపల్లి మండలం మల్లేపల్లి శివారు జాతీయరహదారి పక్కనే రాయుడిగారి మిలట్రీస్ పేరిట ఆంధ్రాస్ లార్జెస్ట్ హోటల్ ఒకటి ఇటీవల వెలసింది. ఈ హోటల్ చుట్టుపక్కల కాకినాడ, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో ఉన్న హోటల్స్ కన్నా సిట్టింగ్ ఎక్కువగా ఉండడం అందులోను విజయవాడ నుంచి వైజాగ్ వైపు అలాగే వైజాగ్ నుంచి విజయవాడ వెళ్లే వారికి జాతీయరహదారి పక్కనే ఉండడంతో దీనికి ఆదరణ పెరిగింది. దీనికి తోడు ఈ హోటల్లో వివిధ రకాలైన వెజ్ అండ్ నాన్వెజ్ వంటకాలను రుచికరంగా వండుతుండడంతో ఆహార ప్రియులు భారీగానే హోటల్‌కు చేరుకుంటున్నారు. ముఖ్యంగా ఈ హోటల్‌లో గుడాయి ఆర్ట్ వర్క్ ద్వారా తయారుచేసిన వెంకటేశ్వరస్వామి వారి పటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ వెంకటేశ్వరస్వామి ముందు టేబుళ్లన్నీ కూడా భక్తులకు ఇబ్బంది కలగకుండా వెజ్ కి కేటాయించి యాజమాన్యం వారి మన్ననలు పొందింది. దీంతో రాయుడిగారి మిలట్రీ హోటల్ పేరు అతి తక్కువ కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

**మొదలైన చిక్కులు :** హోటల్ వ్యాపారం సాఫీగా సాగుతున్న తరుణంలో దీనిపై పిడుగు లాంటి ఆరోపణలు వెల్లువెత్తాయి. నాన్ వెజ్ హోటల్లో వెంకటేశ్వరస్వామి గర్భ గుడి సెట్టింగ్ వేశారని, గుమ్మాలు పెట్టేశారని వెంకటేశ్వర స్వామిని కించ పరుస్తూ నాన్వెజ్ వంటకాలు ఆయన ముందే వడ్డిస్తున్నారని ఈ హోటల్ పై చర్యలు తీసుకోవాలని తిరుమలలో కిరణ్ రాయల్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పలు టీవీ ఛానళ్లు సైతం వార్తల్లో ప్రచురించాయి. ఈ హోటల్ భక్తుల మనోభావా లను దెబ్బతీసేలా ఉందని యాజమాన్యం వ్యవహారశైలి బాగోలేదని ఎన్నో కథనాలు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా దీనిపై ఒక్కొక్కరి దగ్గర నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మా ఆరాధ్యదైవం వెంకటేశ్వరస్వామిని పెట్టుకుంటే తప్పేంటి.. యాజమాన్యం :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి మా కుటుంబ ఆరాధ్య దైవమని ఆయన ఫోటోను ప్రత్యేకంగా గుడాయి ఆర్ట్ వర్క్ చేయించామని హోటల్ యాజమాన్యం చెపుతుంది. వెంకటేశ్వరస్వామిని వాడుకుని వ్యాపారం చేస్తున్నామని ఆరోపిస్తున్నారని అది పూర్తిగా అవాస్తవమన్నారు. వెంకటేశ్వరస్వామి గుడాయి ఆర్ట్ వర్క్ కేవలం రెండు అడుగులలో మాత్రమే ఉంటుందని అది తాము తీసిన వీడియోలు, ఫోటోల్లో చూస్తే ఏడు గుమ్మాలు పెట్టేసి ఏదో పెద్ద సెట్టింగ్ వేసినట్లు ఉంటుందే కాని స్వయంగా ఇక్కడికి వస్తే కాని ఆ రూపం ఆ ఆర్ట్ వర్క్ ఎవరికి తెలియ దన్నారు. వీడియోలు, ఫోటోల్లో చూసేంత పెద్దగా గర్భగుడి మాదిరి ఇక్కడ కనిపిందన్నారు. అన్ని వ్యాపార సముదాయాల్లో పెట్టుకున్నట్లే వెంకటేశ్వర స్వామిని మేము పెట్టుకున్నామని కాకపోతే ప్రత్యేకంగా గుడాయి ఆర్ట్ వర్క్ చేయించడం వల్ల ఇంత పెద్దగా కనిపిస్తుందని వెల్లడించారు. వ్యాపార సంస్థల్లో మన కుల దైవాన్ని పెట్టుకోవడం తప్పని తాము అనుకోవడం లేదన్నారు. ఏ వ్యాపార సంస్థలోనైనా వెంకటేశ్వరస్వామిని పెట్టుకోవడం అనేది ఆనవాయితీగా వస్తుందని ఆ ఉద్దేశ్యంతో పెట్టామన్నారు. హోటల్ కి ఎవరెరవో వచ్చి దురుద్దేశపూర్వకంగా వీడియోలు చిత్రీకరిస్తున్నారని అక్కడ పరిణామాలు చూసి హోటల్ కు వచ్చిన కస్టమర్లే తమకు అండగా నిలుస్తున్నారని తమ కస్టమర్లే తమకు దేవుళ్ళని హోటల్ యాజమాన్యం పేర్కొంటుంది.



## గుండుగొలను పాఠశాలను

# జడ్పీ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

**ఏలూరు జూలై 4 పెన్ పవర్ :** భీమడోలు మండలం గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, బోధనా ప్రమాణాలు, ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య శిబిరాలపై నమోదు చేసే రిజిస్టర్లు తదితర అంశాలను విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూపాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం అవసరమైన సూచనలు అధికారులకు అందించారు.

# సుపరిపాలనే లక్ష్యం: మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం/కాజులూరు ,జూలై 4 పెన్ పవర్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తోందని, గత ఐదేళ్ల వైసీపీ పాలన విధ్వంసానికి నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని 24, 25, 26, 27, 28వ వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత వైసీపీ పాలనలో రాష్ట్రం భయానక వాతావరణంలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, వికాసం దిశగా నడిపిస్తోంది. సుపరిపాలనలో తొలి అడుగు ద్వారా ప్రజలను ఇంటింటికీ వెళ్లి కలుసుకొని వారి సమస్యలను తెలుసుకుంటూ, మై టీడీపీ యాప్‌లో అభిప్రాయాలు నమోదు చేస్తున్నాం" అని చెప్పారు. ప్రజలు మంత్రి సుభాష్‌కు ఘన స్వాగతం పలుకుతూ అడుగడుగునా హారతులు పట్టి సత్కరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కొనసాగిస్తోందని మంత్రి తెలిపారు. కూటమి పాలన పట్ల ప్రజల్లో విశ్వాసం, నమ్మకం పెరిగిందన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఆర్థికంగా వెనకబడ్డ రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మరింత బాగుపరిచిన పాలన అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై4 :** ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సూచించారు. శుక్రవారం ఆయన పెద్ద గెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యుల సంఖ్య, సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, ప్రతిరోజు వచ్చే రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సీజనల్ వ్యాధులపై మందులు సరిపడా నిల్వ ఉండాలని,జ్వరంతో వచ్చే రోగులకు వెంటనే రక్త నమూనాలు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఆనేపల్లి గ్రామాన్ని సందర్శించి, త్రాగునీటి సమస్యపై గ్రామస్థుల ఫిర్యాదుతో స్పందించి నీటి నమూనాలు టెస్ట్ చేయించనున్నట్లు తెలిపారు. అనంతరం రంపచోడవరం పాత ఆంధ్ర బ్యాంకు సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి,పిల్లల హాజరు, ఆహార పంపిణీ, ఆటపాటల ద్వారా బోధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ పర్యటనలో అడిషనల్ డీఎంహెచ్ఓ డా. జి. శిరీష తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి జయంతి, వర్ధంతి రోజులను ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించాలి : ధరణాలకోట శ్రీను




**ప్రత్తిపాడు, పెన్ పవర్, జులై 04 :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ప్రత్తిపాడు సెంటర్లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ "బ్రిటిష్ సామ్రాజ్యానికి గట్టి ఎదురుదెబ్బలు ఇచ్చిన సీతారామరాజు బలిదానం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన వంటి మహనీయుల జయంతి, వర్ధంతి రోజులు రాష్ట్ర ప్రభుత్వ సెలవులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించడం అనేది ఆయన ధైర్యానికి నిదర్శనమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దాసరి సత్తిబాబు, ఇల్లింకా వీరబాబు, మూరా రాజు, గుర్రాల నల్లబాబు, బత్తుల వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు




**అమలాపురం పెన్ పవర్ జూలై 4 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా అమలాపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకి బ్రెడ్లు,పళ్ళు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ బచ్చు ప్రభాకర్, ట్రెజరర్ సుగ్గు శ్రీనివాస సుబ్రహ్మణ్య ప్రసాద్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ కాళ్ళకూరి గోపికృష్ణ, జోన్ చైర్మన్ తమ్మన శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ నార్కేడిమిల్లి భద్రం, సభ్యులు రేపాక నాని, పెదమల్లు నాగు ,కేదార్ శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**అమలాపురం పెన్ పవర్ జూలై 4 :** కొంకాపల్లి క్షత్రియ కల్యాణమండపం నందు,కోడూరుపాడు గ్రామం లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లను అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు,గ్రామ కమిటీ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, దాట్ల గోపిరాజు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, గొసంగి సత్యనారాయణ,రాయుడు రాంబాబు,పిల్లా ప్రసాద్, దున్నాల దుర్గా, గుబ్బల రాంప్రసాద్, సోరపల్లి పుల్లారావు,మందపాటి లోవరాజు, నెల్లి వెంకటేశ్వరరావు, యాలాగన ఆదినారాయణ, వెనుమత్స శ్రీనివాసరాజు, రుద్రాజు చిట్టిరాజు నార్గాని శ్రీను, మామిడిశెట్టి శ్రీరామ్, తోట నరసింహారావు,దొమ్మేటి రామకృష్ణ, ముత్యాల బాబీ, పరసా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం



**ఏలూరు జూలై 4 పెన్ పవర్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ) కార్యక్రమంపై విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కళాశాల విద్యా కమిషన్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ "యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్" అనే కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దాగిన సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి అవకాశం ఉందన్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థి తన ఆలోచనలను పంచుకోవడానికి చక్కని అవకాశంగా ఈ కార్యక్రమాన్ని కొనియాడారు. విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు గా ఎదగడానికి,దేశానికి ఆర్థిక చేయూత నివ్వడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. అనంతరం వైఎఫ్ఎస్ఐ కోఆర్డినేటర్ వి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరికల్పన ద్వారా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కోఆర్డినేటర్ ఎస్ పరమేశ విద్యార్థులకు కార్యక్రమానికి సంబంధించిన అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె అజయ్ కుమార్.సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం రాంబాబు, టీవీఎస్ పద్మావతి, డాక్టర్ పి విజయ కుమార్,ఎం కృష్ణ చైతన్య,టి వెంకట దుర్గాప్రసాద్, డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ,ఎస్ సుస్యలత,డి సుజాత,జె.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి ఉచిత నిరోధక టీకాలు

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీ ఆదివారం జగ్గంపేట ప్రాంతీయ పశు వైద్యశాల వద్ద రాబిస్ వ్యాధి ఉచిత నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.తాతయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. పెంపుడు కుక్కలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## వచ్చే ఏడాది ఉత్తరాంధ్రకు గోదావరి మంత్రి నిమ్మల రామానాయుడు





**సీతానగరం, పెన్ పవర్, జూలై 04 :** జలవనరుల శాఖకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని గత ప్రభుత్వం పెట్టిన రూ.18 వేల కోట్ల బకాయిలను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించడమే నిదర్శనమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోనిపురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఆయన నీటిని విడుదల చేశారు. పవిత్ర గోదావరి నదికి పూజలు నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల నుంచి పుష్కర కాలువ ద్వారా లక్ష నలభై వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. నాడు టిడిపి పాలనలో 1040 లిఫ్ట్ స్కీమ్‌ల ద్వారా ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే వైసిపి హయాంలో 450 లిఫ్ట్ స్కీమ్స్‌ను మరుగున పడేసి నాలుగు లక్షల ఎకరాలకు బీడు భూములుగా మార్చారు. అనిఅన్నారు, ప్రణాళిక బద్ధంగా పోలవరం ప్రాజెక్టు పనులు చేస్తున్నామని వరదల్లో కూడా పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రతిపక్ష నేతకలు ఉత్తరాంధ్ర పై మొసలి కన్నేరు కార్చారుని గత ప్రభుత్వం హాయంలో ఇసుక దోపిడీ లిక్కర్ దోపిడీ అంతా దోపిడీల మయమే అన్నారు, గత ప్రభుత్వం హయాంలో తీసుకున్న నిర్ణయాలు వల్ల వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక పరిస్థితిని కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఐసీయూ కి తీసుకొచ్చి నెమ్మదిగా కోలుకుంటున్నాం అని పుష్కర కాలువ ఆయకట్టు తుని వరకు ఉందని తెలిపారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం స్థాపిత సామర్థ్యం 3,500 క్యూసెక్కులు కాగా పుష్కర కాలువ సామర్థ్యం మేరకు 1400 క్యూసెక్కులను విడుదల చేయనున్నారు. భవిష్యత్తులో పూర్తి స్థాయిలో నీటి విడుదల చేసే క్రమంలో రాష్ట్రంలో అన్ని జలనరుల ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణా విషయంలో నిర్లక్ష్యం వైఖరి వలన రైతులు 4 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం చెయ్యలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్వహణకు, ఎత్తిపోతల పథకాల వార్షిక నిర్వహణకు తాము ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో రాజానగరం టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బల రామకృష్ణ, జలవనరుల శాఖ తుని సర్కిల్ ఎస్ఈ బి.ఏసుబాబు, ఎస్. ఈ.(హెడ్ వర్క్స్) రెడ్డి రామచంద్ర రావు, ఈ.ఈ. పివిఎస్ ఎస్.రంగారావు, డి.ఈ. సిహెచ్. కోటేశ్వరరావు, ఏఈఈలు వినోద్, సుమంత్ పాల్గొన్నారు.

## మోటారు సైకిళ్ళ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు





**గోకవరం, పెన్ పవర్,జులై 04 :** గంజాయి సేవనానికి అలవాటుపడిన యువకులు ఆ గంజాయిని కొనుగోలు చేసేందుకు మోటార్ సైకిళ్ళను దొంగతనం చేస్తూ గంజాయిని తరలిస్తున్న యువకులు గోకవరం పోలీసులకు పట్టుబడ్డారు. ఈ కేసుపై శుక్రవారం కోరుకొండ డీఎస్పీ వై శ్రీకాంత్ గోకవరం పోలీసు స్టేషన్ నందు పత్రికా సమావేశం నిర్వహించారు. పత్రికా సమావేశంలో డీఎస్పీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం స్థానిక ఎస్సై వివిఎస్వి పవన్ కుమార్ తమ సిబ్బందితో గోకవరం శివారున కొత్తపల్లి రోడ్డులో బాపనమ్మతల్లి ఆలయంవద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొత్తపల్లి వైపు నుండి రెండు మోటార్ సైకిళ్ళపై వస్తున్న నలుగురు యువకులను ఆపేందుకు ప్రయత్నించారు .ఆ యువకులు తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఒక యువకుడు తప్పించుకుని పారిపోయాడు. పట్టుబడ్డ వారినుండి అక్రమంగా తరలిస్తున్న 14 కేజీల గంజాయిని, రెండు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పట్టుబడ్డవారు మండలంలోని కామరాజుపేటకు చెందిన పాశం కొండలరావు అలియాస్ నాని అలియాస్ కళ్యాణ్,వాకాడ పవన్ కుమార్ అలియాస్ ముక్కా పవన్,కాకర్ల వెంకట కుమార్, తప్పించుకుని పారిపోయిన యువకుడు గోకవరం గ్రామానికి చెందిన ఆవుల వంశీ గా పోలీసులు గుర్తించారు. పట్టుబడ్డ యువకులను విచారించగా వారు దొంగతనం చేసి కామరాజుపేట శివారున ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్దనున్న సూరంపాలెం కాలువ వంతెన క్రింద దాచివుంచిన 14 మోటార్ సైకిళ్ళను గుర్తించి స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. గంజాయి సేవనానికి అలవాటుపడిన వీరు ఇళ్ళ ముందు పార్కు చేసిన మోటార్ సైకిళ్ళను చోరీ చేసి వాటిని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్న వారితో మారకం చేసి గంజాయిని తీసుకునివచ్చి సేవిస్తున్నారు. పత్రికా సమావేశంలో సిఐ సత్య కిషోర్, ఎస్సై వివిఎస్వి పవన్ కుమార్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మన్యం వీరునికి ఘన నివాళులు



**కాకినాడ పెన్ పవర్, జూలై 4 :** స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజల్లో చైతన్యం రగిలించడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన కొనియాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి ఆయన ధైర్య సాహసాలు స్ఫూర్తిగా నిలుస్తాయాని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంలో గిరిజనులపై బ్రిటీషర్లు చేస్తున్న దౌర్జన్యాలపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారన్నారు. తన పోరాటపటిమతో తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీసానా సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో ఎన్.నాగమల్లేశ్వర రావు,సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, అల్లూరిసీతారామ రాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు





**అమలాపురం ముమ్మిడివరం పెన్ పవర్ జూలై 4 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు లంకతల్లెమ్మ గుడి సెంటర్ నందు జనసేన ముమ్మిడివరం టౌన్ అధ్యక్షులు కర్రా దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు సిబ్బంది ఏర్పాటు చేసిన పళ్ళు, పాలు మరియు బ్రేడ్లను పంచారు.

ఈ సందర్భంగా ముమ్మిడివరం అన్నక్యాంటీన్ నందు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం సాయంత్రం భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గోదశి నాగేశ్వరరావు, చెల్లి అశోక్,తాడి జానకిరామ్,గుద్దటి విజయ్,దూడల స్వామి, పోలిశెట్టి కృష్ణ, యేడిద దొరబాబు, మాదాల పరంకుశం,చింతలపూడి పల్లంరాజు, మలపర్తి బాలకృష్ణ, విళ్ల వీరాస్వామి,వీరా శ్రీనివాస్, నిమ్మకాయల వీరబాబు, పాయసం సాయి,గణేశుల శ్రీను,గాలిదేవర బుల్లి,బాణాల అజయ్, పెన్నాడ తేజ,జగతా శివ,వక్కపట్ల బ్రదర్స్, నిమ్మకాయల నాని, గాలిదేవర ముఖేష్,జగతా సతీష్, జగతా శివ, పులిమే గోపి, కోళ్ల శ్రీను, కాపు యువత రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**కాజులూరు, పెన్ పవర్ :** కాజులూరు మండల కేంద్రంలో విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించబడింది. భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కాజులూరు గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు శిలా విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భారతదేశ స్వాతంత్ర సమరంలో అల్లూరి సీతా రామరాజు తన గుండె ధైర్యంతో, బ్రిటిష్ వలస పాలకుల నియంతృత్వానికి ఎదురుదెబ్బ ఇచ్చి, మన్యం ప్రజల కోసం పోలీసు స్టేషన్లు దాడి చేసి, భారత మాత వడిలో ఒదిగారు. అలాంటి మహనీయుని జయంతిని స్మరించుకోవడం మనకు గర్వకారణం" అని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, 10వ వార్డు జనసేన నాయకులు యాళ్ల సత్తిబాబు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జక్కా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, గుండారపు శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 4 :** సిపిఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభకు పోలవరం నియోజవర్గం నుండి సుమారు 2500 మంది హాజరుకానున్నట్లు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కారం ధారయ్య తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ 5 ,6, 7 తేదీలలో చింతలపూడి లో జరిగే మహాసభలను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అదేవిధంగా పోలవరం నిర్వాసితులకు ఉండే సమస్యలను పరిష్కరించేందుకు పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులు హాజరు అవుతారని తెలిపారు. ఈయనతోపాటు మండల సహాయ కార్యదర్శి ఓర్సు శ్రీను పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 :** మండలంలోని రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పూజ, డాక్టర్ మురళి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ మాసోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హాస్టల్స్ వద్ద ఐ ఆర్ ఎస్ స్ప్రేయింగ్ చేయించారు. డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వాతావరణంలో మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ఆరోగ్యం ఇబ్బందిగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ యుఓ సత్యనారాయణ, ఎంపీహెచ్ఈఓ ఉమామహేశ్వరరావు, హెచ్ ఎస్ శంకర్, ఎం ఎల్ హెచ్ పి మౌనిక, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నయ్య, పంచాయతీ సెక్రటరీ శివ, గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ క్లారిస్, హాస్టల్ వార్డెన్ ప్రభాకర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయుడు దొరబాబు సేవలు ప్రశంసనీయం

- ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్ జూలై 4 :** రాయుడు దొరబాబు సేవలు ప్రశంసనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండలం,ధర్మవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు రాయుడు దొరబాబు ,జువ్వల బాబు, జువ్వల వరాలు, కిర్లంపూడి ముద్రగడ నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రాయుడు దొరబాబు ఇటీవల "సేవారత్న పురస్కారం" అందుకున్న సందర్భంగా ముద్రగడ గిరిబాబు దొరబాబును అభినందించడమే కాకుండా, ఇలాంటి పురస్కారం అందటం తెలుగువారిగా మనందరం గర్వించాల్సిన విషయమని ఇలాంటి పురస్కారాలు ఆయన మరెన్నో అందుకోవాలని గిరిబాబు తెలిపారు.

## పేద ప్రజల గుండెల్లో మోహనరంగాకు శాశ్వత స్థానం

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** బడుగు,బలహీనవర్గాలు, పేద ప్రజల గుండెల్లో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా చిరస్థాయిగా నిలిచి ఉంటారని పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అన్నారు. వంగవీటి రంగా 78వ జయంతి సందర్భంగా స్థానిక జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గణపతి వీర రాఘవులు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, సుంకర నాయుడు, కొర్లపాటి ఢిల్లీ, సూదాబత్తుల రమేష్, రవణం విజయ్, కొప్పినీడి ఈశ్వరరావు, మేడిది శ్రీను పాల్గొన్నారు.

## ఈనెల 5, 6న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సమావేశం



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** ఈనెల 5,6 తేదీలలో విశ్వ హిందూ ఒరిషత్ రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని విశ్వహిందూ పరషత్ మండల ప్రచారక్ కదలి వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. అమలాపురం ఆర్టీసి కాంప్లెక్స్ సమీపంలో ఆర్.ఎస్.ఎస్. భవనంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర స్థాయి సమావేశం కోనసీమ వి.హెచ్.పి. అధ్యక్షులు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగుతుందని ఈ సమావేశానికి విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని కోరారు.

## 83మోడల్ ప్రైమరీ స్కూల్స్ అభివృద్ధికి చర్యలు : ఏజెన్సీ డిఈఓ మల్లేశ్వరరావు



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై4 :** ఏజెన్సీలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని, రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో మొత్తం 83 మోడల్ ప్రైమరీ స్కూల్స్‌ను అభివృద్ధి చేయనున్నట్టు ఏజెన్సీ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఈఓ) మల్లేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమీపంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న 3,4,5వ తరగతి విద్యార్థులను ఈ మోడల్ పాఠశాలల్లో విలీనం చేస్తామని చెప్పారు.ఈ మోడల్ పాఠశాలల్లో ప్రతి తరగతికి ప్రత్యేక టీచర్‌ను నియమించే ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన స్థాయిలో తరగతి గదులు,శుభ్రమైన బాత్రూంలు, రన్నింగ్ వాటర్,మినరల్ వాటర్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విద్యా రంగంలో నాణ్యత సాధించేందుకు ఈ స్కూల్స్ మార్గదర్శకంగా నిలుస్తాయని డీఈఓ తెలిపారు.

## జగ్గంపేట డిగ్రీ కళాశాలలో పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని స్కిల్ హబ్ ద్వారా జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ ఫీల్డ్ టెక్నిషియన్ హోమ్ అప్లయన్సెస్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు తెలిపారు. దీనికి బి.టెక్ (ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్), డిప్లొమా (ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్) అర్హత అన్నారు. హోమ్ అప్లయన్సెస్ (ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్, మైక్రోవేవ్, ఏ.సీ. తదితర వాటిని అమర్చడం, మరమ్మతులు, వాటి నిర్వహణ చూడడం, విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించడం, ఫీల్డ్ వర్క్, డెమో సెషన్ల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, అర్హతలకు సంబంధించిన సర్టిఫికేట్ల నకళ్ల తో దరఖాస్తును జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 10వ తేదీలోగా సమర్పించాలన్నారు.

## ఘనంగా అల్లూరి, రోశయ్య జయంతోత్సవాలు



**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై 4 :** మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతులను కైకరంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య రాష్ట్ర నాయకుడు కోన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఇరువురు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ నాయకులు కోన హనుమాన్ బాబు, గుత్తికొండ రామ్ ప్రసాద్ చౌదరి, కొత్తపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రాంతీయులు, యువకులు హాజరై మహనీయులను జ్ఞాపకంచేసుకున్నారు.

# మహిమాన్వితం...పరమపవిత్రం

### రేపు తొలి ఏకాదశి పర్వదినం



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 4 :** ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశులు (ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి, శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి) ఏదో ఒక ప్రత్యేకత సంతరించుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశి. ఆషాఢ మాస శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరం అని కూడా అంటారు. ఈ రోజు నుంచి శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషపాన్పుపై శయనిస్తాడు. కనుక దీన్ని శయన ఏకాదశి అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుంచి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు. ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా నేటి నుంచి ప్రారంభమవుతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును కూడా ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలు కార్తీకమాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించాలని పురాణాలు పేర్కొంటున్నాయి. మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్య, చంద్ర గ్రహణ సమయాలలో భూదానం, అశ్వమేధ యాగం, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వి సతీ సక్కుభాయి ఈ వ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది. ఈ వ్రతాన్ని ఆచరించదలచినవారు దశమి నాడు రాత్రి నిరాహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం, దుష్ట ఆలోచనలు పనికిరావు. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి. అన్నదానం చేయడం చాలా మంచిది. ఆషాఢ మాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి శ్రీహరి నియమ నిష్టలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్రపొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి. ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడి కాయ, చింతపండు, ఉసిరి, ఉలవలు, మినుములు తీసుకోకూడదు. అదేవిధంగా మంచంపై శయనించడం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టత గురించి పద్మ పురాణంలో వివరించారు. అష్టకష్టాలతో తల మునకలవుతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడని, ఈ వ్రతాన్ని నియమనిష్టలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుంచి విముక్తి పొందగలరని, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పద్మ పురాణంలో పేర్కొన్నారని చెప్తుంటారు.

ఈరోజు నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు చాతుర్మాస్య వ్రతం అవలంబిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి మరునాడు ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుకగా చేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఏ రకమైన తెగుళ్ళు సోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవకూడదని భక్తితో ఆ శ్రీహరిని పూజిస్తారు. తొలి ఏకాదశి పర్వదినం నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి ఆ శ్రీహరికి నైవేద్యంగా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు. తొలి ఏకాదశినాడు ఈ పేలపిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు. ప్రతీ నెలా వచ్చే ఏకాదశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారు. ముఖ్యంగా ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోజనం చేసి శేషశాయి అయిన లక్ష్మీ నారాయణమూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢమాసం శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష ఆచరిస్తారు.

## 7న చలో విజయవాడ : వైయస్సార్సీపి విద్యార్థి విభాగం




**అమలాపురం పెన్ పవర్ జూలై 4 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు మిండగుదిటి శిరీష్, విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్ రమేష్ జిల్లెళ్ళ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలపై చేస్తున్న దుర్మార్గాలకి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇవాళ ఏదైతే కూటం ప్రభుత్వ ఏర్పడిన తర్వాత గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జిల్లాకు మెడికల్ కళాశాల తీసుకొచ్చిన ఘనత నాడు జగన్మోహన్ రెడ్డిది ,అయితే ఇవాళ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ఆ మెడికల్ కళాశాలలు పి పి పి పద్ధతిలో ప్రైవేటీకరణ చేస్తూ ఇవాళ పేద ప్రజలు ఎవరైతే మెడికల్ చదవాలన్న ఆసక్తికరమైన విద్యార్థులకి ఈ కూటమీ ప్రభుత్వం గండికోట వేసింది .ఏదైతే ఎన్నారై కోటాలో మెడికల్ విద్య పూర్తి చేసుకుని ఇవాళ విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో డాక్టర్స్‌గా పని చేస్తూ వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇవాళ డాక్టర్ని నడిరోడ్డు మీదకినుంచో పెట్టిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఇవాళ ఈ మెడికల్ విద్యార్థులకు చేస్తున్న అన్యాయానికి సంఘీభావంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ అధ్యక్షులు పానుగంటి చైతన్య పిలుపుమేరకు రేపు 7న ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి వినతి పత్రం ఇవ్వడం కోసం రాష్ట్ర నలుమూలల ఉన్నటువంటి విద్యార్థి సంఘాల నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు అందరూ చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.రేపు 7న జరగబోయే కార్యక్రమంలో అందరూ కూడా డాక్టర్లు తరపున మనం నిలబడాలని వారికి మన సంఘీభావం తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు బడుగు మోహన్, పెట్టా సత్తిబాబు, ముత్యాల జగన్, మారే రవితేజ, జల్లి కార్తీక్, మధు కిరణ్, బన్నీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో కూటమి పాలన



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 4 :** కూటమి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం వీరవరం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కిర్లంపూడి మండలం ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి వీరంరెడ్డి కాశిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని వారు అన్నారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపై అవగాన



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి చిరుతపూడి గ్రామం లో గ్రామ సర్పంచ్ కోట బేబీ రాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి వైద్యాధికారి ఎమ్. రామానుజరావు మాట్లాడుతూ టిబి వ్యాధి పట్ల అవగానకలిగి ఉండాలని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాకలో అన్ని వైద్య సేవలు లభిస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం టిబి వ్యాధిపై అవగాహన కలిగించారు. క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన వారి నుండి నమూనాలను సేకరించారు. టిబి ముక్త్ భారత్ కొరకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కామల వైద్యాధికారి కె.సుమ ప్రియ, ఎస్.టి.ఎల్.ఎస్. సర్వారాయుడు, ఎం.ఎల్.హెచ్.పి రేష్మ, ఏ.ఎన్.ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## అల్లూరి 128వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### అల్లూరి త్యాగాలను గుర్తుంచుకోవాలి



**దేవీపట్నం, పెన్ పవర్, జూలై4 :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయం సమావేశ హాలులో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి ఐటిడిఏ పి.ఓ. కట్టా సింహాచలం పూలమాలలు వేసి, గిరిజనుల కోసం బ్రిటిష్ పాలనపై పోరాడిన అల్లూరి త్యాగాలను ఆయన స్మరించారు.ఈ ప్రాంత గిరిజనులతో కలిసి బ్రిటిష్ పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆదర్శంగా నిలిచారని ఆయన తెలిపారు. అల్లూరి జన్మదినమైన జులై 4ను పురస్కరించుకుని జిల్లా పేరు అల్లూరి సీతారామరాజుగా మార్చడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,ఏపీఓ రమణ,డీఈవో మల్లేశ్వరరావు, పిహెచ్ఓ దేవదానం, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



**అమలాపురం మమ్మిడివరం పెన్ పవర్ జూలై3 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలకు ఎంపిక చేసి వారి ఇంటికే ఆ పథకాలకు ఎంపిక చేసి మారి ఇంటికి ఆ పథకాలు అందించాలన్నదే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లేకున్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో చెల్లి అశోక్ ఆధ్వర్యంలో ఈరోజు 3వ వార్డ్, ఐదవ వార్డు, ఏడవ వార్డు, 13వ వార్డు, 18వ వార్డులో ఈరోజు వార్డు అధ్యక్షులు కార్యదర్శులు కమిటీలతో వార్డులలో ప్రతి ఇంటికి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా సుపరిపాలనలో తొలి అడుగు ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం,యువతకు ఉద్యోగాలు, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ,ఎన్నో అభివృద్ధి పథకాలు చేయడం జరిగిందని అశోక్ అన్నారు. ముమ్మిడివరం నియోజవర్గం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని, ఆయనకు నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు సహకారంగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని అశోక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నగర టిడిపి అధ్యక్షులు దొమ్మేటి రమణ కుమార్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు,నగర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, విల్ల వీరస్వామి నాయుడు,కట్ట సత్తిబాబు, బడుగు సందీప్ సాయి,14 బూత్ అధ్యక్షులు పెనుమత్స సురేష్ వర్మ కార్యదర్శి పచ్చిమట్ల ధర్మరాజు, 23వ బూత్ అధ్యక్షులు చప్పిడి ప్రసాద్, 19 వ బూత్ అధ్యక్షులు నిమ్మకాయల విశ్వేశ్వరరావు, కార్యదర్శి అన్నా భతుల చంద్రమౌళి, 30వ బూత్ అధ్యక్షులుగా పెదపూడి రుక్మిణి, కార్యదర్శి సీలం శ్రీనివాసరావు, 24వ బూత్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, కొండేటి వెంకటలక్ష్మి, నీతిపూడి వంశీ, బొక్క సురేష్, నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా ప్రధాని మోడి పాలన




**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 4 :** ప్రపంచంలోనే అతిపెద్దపార్టీ బీజేపీ అని పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులు అవుతున్నారని మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. మండల పరిధి మొసలపల్లి గ్రామంలో మండల బీజేపీ కన్వీనర్ కముజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా , జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి చూసి మాజీ డీఎస్పీ దంతులూరి రామ వర్మ బీజేపీ పార్టీ లో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేమా మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ లో చేరడానికి చాలామంది ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు, అయ్యగారి కృష్ణసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చకపోతే పోరాటానికి సిద్ధం

### సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల



**సీతానగరం, పెన్ పవర్, జూలై 4 :** సీతానగరం మండల పరిధిలోని ప్రభుత్వ భూమిని స్థానిక పేదలకు పంపిణీ చేపట్టాలని సిపిఐఎంఎల్ పార్టీవ్యవసాయ సంఘ స్టేట్ ప్రెసిడెంట్ వేగిపాటి అర్జునరావుడిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండలంలో సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు ఆధ్వర్యంలో రాజు గార్డెన్ కళ్యాణమండపంలో గ్రామాల పేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని సమావేశం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలన్నారు కానీ గత ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయటం వల్లనే వైసిపి ప్రభుత్వాన్ని గ్రామీణ పేదలు ఇంటికి సాగనంపారన్నారు. నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూకబ్జాలపైన శ్వేత పత్రం విడుదల చేసి వదిలేయకుండా భూ కబ్జాల వద్ద ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆ భూములను పేద ప్రజలకు పంచాలని అప్పుడే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా అరికట్టచ్చని తెలిపారు. ఇదేఅదునుగా రాజకీయ పలుకుబడి కలిగిన వారు పెద్ద ఎత్తున భూములు ఆక్రమించి ఆ భూములను రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ పాస్ పుస్తకాలు, నకిలీ పట్టాలు వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. అసైన్డ్ చట్టపకారం పేదలకు ఇచ్చిన భూములకు మాత్రమే సర్వే చేసి భూములు అప్పజెప్పాలన్నారు. మండలంలో సీతానగరం నుండి పురుషోత్తపట్నం వరకు రోడ్డు అధ్వానంగా తయారయిందని ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే అవస్థలు పడుతున్నారని త్వరలో ప్రజల సమస్యలు పరిష్కరించబోతే సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున ఉద్యమాలు చేపడతామని తెలిపారు, అదేవిధంగా మండలంలో ఇసుక మట్టి గ్రావెల్ నాయకులేఅక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ పార్టీ రాజానగరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, తూర్పుగోదావరి జిల్లా కమిటీ మెంబర్ నందమూరి చిట్టి స్వామి,సీతానగరం మండల ప్రెసిడెంట్ సిద్ది నాగరాజు, తదితరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## మర్రిపాకలో అల్లూరికి ఘన నివాళులు



జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 జయంతి సందర్భంగా జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో అల్లూరి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వరావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రజలపై పెను భారాలు మోపుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అల్లూరి పోరాట స్పూర్తితో యువత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన నేటికి పేదోడికి ఉండటాని సెంటు స్థలం కరువైందని ఆయన విమర్శించారు. భూస్వాముల, పాలక వర్గాల కబంద హస్తాలలో బంది అయిన వేలాది ఎకరాల పోరంబోకు, మిగులు, దేవదాయ భూములు నిరుపేదలకు దక్కే వరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్, సెబాస్టియన్ రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్టీ పునర్నిర్మాణానికి వైఎస్సార్సీపీ సంకల్పబద్ధం

### ముదునూరి మురళీరాజు





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 4 :** పార్టీ పునర్నిర్మాణం అవసరమైన దశలో ఉందని, గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలతో మమేకమై తిరిగి ప్రజాభిమానాన్ని గెలుచుకోవడమే లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు తెలిపారు. శుక్రవారం భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షతన నిర్వహించిన పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని తిరిగి పటిష్టం చేసేందుకు ఈ సమావేశం ప్రణాళిక రేఖగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, ప్రాంతీయ సమన్వయకర్త బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తణుకు ఇంచార్జ్ కానుమూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ, పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల, పాలకొల్లు ఇంచార్జ్ గుడాల గోపి, ఎమ్మెల్సీలు కావూరు శ్రీను, వంక రవీంద్ర, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ పట్ల విశ్వాసాన్ని చాటారు.

## పోలవరం నిర్వాసితులు కలసి సమస్యలు పరిష్కరించాలి

### - సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత - వి.ఆర్.పురం మండల పోలవరం నిర్వాసితులు





**వి.ఆర్.పురం పెన్ పవర్, జూలై 4 :** రంపచోడవరం ఎం.ఎల్.ఏ. మిర్యాల శిరీషను శుక్రవారం వి.ఆర్.పురం మండల పోలవరం నిర్వాసితులు కలసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వ కోల్పోతున్న వి.ఆర్.పురం వాసులకు ప్రధాన సమస్య గ్రామాల్లో గ్రామ సభ జరుగు చివరి తేదీ వరకు18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ వర్తింప జేయాలని,గృహాలు నిర్మాణం చేసుకోనే వారికీ ఆరు లక్షలు ఇవ్వాలని,బీసీ కాలనీ, రేఖపల్లి ఎస్.సి.కాలనీ, రామవరం గ్రామాలను ముంపు జాబితా లో చేర్చాలని, రేఖపల్లి గ్రామానికి నోటిఫికేషన్ ఇచ్చి వ్యవసాయ భూములకు నష్ట పరిహారం ఇప్పించాలని ముంపుకు గురి అవుతున్న గిరిజనేతరులకు తిరువూరు,మైలవరం, నూజివీడు, తదితర ప్రాంతాలల్లో పునరావాసం కల్పించాలని,కోరారు.ముంపు వాసుల సమస్యల పై ఎం.ఎల్. ఏ.వెంటనే స్పందించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.వి.ఆర్.పురం మండల పోలవరం నిర్వాసితులు ఎం.ఎల్.ఏ.మిరియాల శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ నిరసన కార్యక్రమాలు




గోకవరం, పెన్ పవర్,జులై 04 : రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఏపీఎస్ ఆర్టీసీ గోకవరం డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో గేటు ధర్నా నిరసన, ఆందోళనలు తెలియజేసినట్లు ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పైడిమళ్ళ లక్ష్మణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీతో , ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని ముఖ్యమైన సమస్యలను మెమొరాండం రూపంలో డిపో మేనేజర్ సుచరిత మార్గారెట్కు, తహసీల్దార్కు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఎప్పటినుంచో ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగుల సంబంధిత ఫైలు ముఖ్యమంత్రి టేబుల్ పై ఉండటంవల్ల ఆయన క్లియరెన్స్ ఇచ్చినట్లయితే వెంటనే ఆర్టీసీలో ప్రమోషన్లు మొదలవుతాయని, ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించి గతంలో రావలసిన ఏరియర్స్ ఇవ్వాలని అలాగే ఉద్యోగుల యొక్క 1 /19 సర్క్యులర్ తూచ తప్పకుండా అమలుచేసి ఉద్యోగుల భద్రత కల్పించాలని,వారికి మేనేజ్మెంట్ తోడ్పాటును వెంటనే ప్రకటించాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మహిళల ఉచిత బస్సు సర్వీసుకు సరైన బస్సులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని , ఆర్టీసీలో మౌలిక అంశాలపై ఆర్టీసీ సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ధర్నాలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నల్ల వీరబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కిరెడ్డికృష్ణ వైస్ ప్రెసిడెంట్ చీకట్ల వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ బొమ్మిరెడ్డి భాస్కర్, బచ్చు వీరేంద్రనాథ్, లోవ శ్రీనివాస్, అడపా శేఖర్, గ్యారేజీ కార్యదర్శి శ్రీనివాసరావు, మహిళా ఉద్యోగులు కావ్య, వేదవల్లి, నానాజీ, సిలార్, కేవివిఎన్ రావు, జెట్టి కృష్ణ, చాగంటి శ్రీను అధిక సంఖ్యలో అవుట్ సోర్సింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆమదాలబంద గార్లపాడులో సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమం





**గంగవరం, పెన్ పవర్ జూలై 4 :** రంపచోడవరం నియోజక వర్గం గంగవరం మండలం ఆమదాలబంద పంచాయితీ పరిధి ఆమదాలబంద, దొర మామిడి పంచాయితీ గార్లపాడు గ్రామాలలో శుక్రవారం మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో సుపరి పాలనలో - తొలి అడుగు కార్యక్రమం మూడవ రోజు విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పండా ఆదినారాయణ దొర, పల్లాల వెంకట రెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, కుంజం కృష్ణమూర్తి దొర, కారం పండుదొర, కోసు తమ్మన్న దొర, పల్లాల కృష్ణారెడ్డి, కోసు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరికి ఘన నివాళి



**అడ్డతీగల ,పెన్ పవర్, జూలై04 :** అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని పురస్కరించు కొని అడ్డతీగల అల్లూరి సీతారామరాజు దాడి చేసిన పోలీస్ స్టేషన్ ఆవరణంలో అల్లూరి చరిత్ర పరిశోధకుడు పడాల. వీరభద్రరావు ప్రతిష్టించిన అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శి దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్డతీగల సిఐ బి.నరసింహమూర్తి ఎస్సై వినోద్ పాల్గొన్నారు. సీఐ నరసింహమూర్తి అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. సిఐ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక మైలురాయని, తెల్లదొరల బానిసత్వం నుండి భారతీయులను విముక్తి కలిగించిన మహనీయుడు అల్లూరి అని సిఐ అన్నారు. ఎస్ఐ వినోద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రదేశంలో తాను విధులు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని, భావితరాలు అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ వినోద్ అన్నారు. దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ అల్లూరి బ్రిటిష్ దొరలను కంటిమీద కునుకు లేకుండా గడగడలాడించి స్వతంత్ర పోరాటానికి నాంది పలికారని అలానే ఏజెన్సీ ప్రాంతంలో ఆయన నడిగాడిన ప్రదేశాలు అడ్డతీగల పరిసర ప్రాంతాలలో ఉండడం, ఇప్పటి ప్రజలు చేసుకున్న అదృష్టమని దంగేటి అన్నారు. అనంతరం అల్లూరి విగ్రహానికి సీఐ నరసింహ మూర్తి,ఎస్సై వినోద్ పోలీస్ సిబ్బంది, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శి దంగేటి. సత్తిబాబు అల్లూరి విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.



## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడి



**సీతానగరం, పెన్ పవర్, జూలై 4 :** జిల్లా ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మేరకు సీతానగరం మండలంలో శుక్రవారం నాడు కోరుకొండ ఎక్సైజ్ సిఐ. శ్రీనివాస్ బాలాజీ రాజమండ్రి పోలీసుబృందం ఆకస్మిక దాడులు నిర్వహించారు, ఈ దాడుల్లో సీతానగరం శెట్టిబలిజిపేటలో 25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు,రఘుదేవపురం గ్రామంలో ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు, మద్యం అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ. శ్రీనివాస్ బాలాజీతెలిపారు. అదే విధంగా మండలంలో నాటు సారా అమ్మిన తయారుచేసిన సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు,

## జగ్గంపేటలో మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 4 :** రాజకీయ నాయకుడిగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నేత కొణిజేటి రోశయ్య అని జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగారాజు, వి నాగసత్య, కంచర్ల బాబు, నమశ్శివాయ, వీర్రాజు గుప్తా, పొట్టి రాజేష్, రామానుజ, తాతబాబు, సాయిబాబు, బోండా నూకబాబు, ఆర్యవైశ్య ప్రముఖుల అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మలకపల్లిలో రంగా జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 4 :** వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా మలకపల్లి గ్రామంలో రాగు వీర్రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రంగా అభిమానులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పూర్వపు అధ్యక్షులు సాయన సుబ్బారావు రంగా సేవలు కొనియాడారు. సిద్దా రామకృష్ణ, ఏసులంక తాతారావు, కోప్పినిడి జయప్రకాష్ నారాయణ, నేతాజీ, కాపకాయల సతీష్, యువత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి ఉదారత




**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై :4 :** వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు తన సుదీర్ఘ సేవలను అందించిన ఉపాధ్యాయుడు చిన్ని సురేంద్ర పదోన్నతి పొంది రాచూరు హై స్కూల్కు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన పాత పాఠశాలకు గుర్తుగా రూ.5,000 విలువైన కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజు పాఠశాల తరపున చిన్ని సురేంద్ర కి హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య ఈ ఉదారత చర్య ప్రశంస లందుకుంది. విద్యార్థులు, సిబ్బంది కూడా సురేంద్ర కి ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఆత్రేయపురం పంచాయతీలో అక్రమాలపై ఫిర్యాదు డి.ఎల్.పి.ఓ విచారణ





ఆత్రేయపురం,పెన్ పవర్ జూలై 4 : ఆత్రేయపురం గ్రామ పంచాయతీలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనపై వచ్చిన ఫిర్యాదును సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించారు. అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి పంచాయతీ తీర్మానాలు లేకుండానే పనులు చేపట్టారనే ఆరోపణలపై డిప్యూటీ లోకల్ ప్లానింగ్ ఆఫీసర్ (డి.ఎల్.పి.ఓ) ఎ.రాజు శుక్రవారం విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా, ఉపసర్పంచ్ ముదునూరి విష్ణుకుమార్ రాజు, పాలకవర్గ సభ్యులు కె.రమణ, యాలంగి చిన్న సత్యనారాయణ, వి.శిరీష, ఎం.రాజంరాజు, రామకృష్ణంరాజు, ఆర్.జానీలు తదితరులు పాల్గొన్నారు. వార్డుసభ్యులు అధికారులకు వివరించిన విషయాల ప్రకారం-పంచాయతీ తీర్మానం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు దాదాపు 46 లక్షల రూపాయిలు విలువైన అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు తయారు చేశారని, ఆయా పనులు నియమిత విధానాలకు విరుద్ధంగా చేపట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక, క్వాలిటీ కంట్రోల్ శాఖ నాణ్యతపై పరిశీలన చేయకపోవడం వల్ల పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు తెలిపారు. ఈ అంశాలపై ఇప్పటికే గత నెల జూన్ 23న జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు పాలకవర్గ సభ్యులు గుర్తు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ విచారణ జరగడం విశేషం. విచారణలో వచ్చిన వివరాలపై జిల్లా పంచాయతీ అధికారి వద్దకు నివేదిక పంపిస్తామని డి.ఎల్.పి.ఓ రాజు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి శివప్రసాద్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

అడ్డతీగల మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ పర్యటన





**అడ్డతీగల, పెన్ పవర్, జూలై 4 :** అడ్డతీగల మండలంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని రంప చోడవరం నియోజకవర్గంలోని అడ్డతీగల మండలంలోని భీముడి పాకలు, పాపంపేట, చేలు పాకలు, గొండోలు, రాజుపాలెం, వీరభద్రపురం, కోనలోవ, గౌరయ్య పేట, కొట్టం పాలేం, బొడ్లంక, అడ్డతీగల గ్రామాల్లో శాసనసభ్యులు మిరియాల.శిరీష దేవి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆ ఆ గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు ఎమ్మెల్యే శిరీష దేవికి ఘనస్వాగతం పలికారు, ఆడబిడ్డలు పువ్వులు జల్లుతూ మంగళ హారతులతో తమ గ్రామంల్లోకి స్వాగతించారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి, ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధి గురించి తెలుసుకుని, ప్రజల సమస్యలు ఏవైనా ఉన్నాయా అని సవివరంగా ఆరా తీశారు. అడ్డతీగల గ్రామంలో సీతారామరాజు కాలనీ లో బొమ్మల పేటలో గత కొంతకాలంగా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, తెలుగు దేశం నాయకులు బీర. బాలయోగి చెప్పగా బాలయోగి ఎమ్మెల్యే శిరీష దేవికి తెలియజేశారు. జమాల్ ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరు కొట్టించడనికి వెంటనే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మఠం. విజయభాస్కర్, జిసిసి డైరెక్టర్ గొర్లె. సునీత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా.వెంకటరమణ రెడ్డి, చింతూరు టిడిపి నాయకులు జమాల్ ఖాన్, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డీ. రాంబాబు, ధారగడ్డ మాణిక్యాలరావు, వంకా. సతీష్, బాలయోగి, కె.కృష్ణమూర్తి, రాఘవ, వై.శ్రీను, బి హరిబాబు, గొర్లె. నిశాంత్, వై.రత్నకుమారి, కే. రామకృష్ణ, నాని బాబు, ఎస్. శ్రీనుబాబు, వీరపు రెడ్డి, చెల్లారావు, జనసేన పార్టీ నాయకులు రాజేంద్ర, షేక్ సుభాని, చోటు, ఎం.రాంబాబు, జి.ఏసుబాబు, జె.కోటేశ్వర రావు, బి.సత్యనారాయణ, ఎం.కాశి బాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కోల్పోయి ఎనిమిదో నెలొచ్చింది



**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై 4 :** నెల కాదు రెండు నెలలు కాదు.. ఏకంగా ఎనిమిదో నెలొచ్చినా కోల్పోయిన ఉద్యోగాలు తిరిగి రాక... అది కూడా ఇరవై రెండేళ్లు సర్వీస్ చేసి, యాభై ఏళ్ళు పైబడ్డ వయస్సులో.... ఏ ఉపాధీ దొరక్క ఎలా బతకాలో తెలీక ఆకలితో అలమటిస్తున్న వెయ్యి కుటుంబాల దిక్కులేని దీనావస్థ స్థితి! వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్య సహాయకుల అత్యంత దుర్భర పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ శు క్రవారం పత్రికల వారికి వివరించారు. ఉన్నా ఉద్యోగాలు కోల్పోయి ఎనిమిదో నెలొచ్చినా, కేవ లం కూటమి ప్రభుత్వంపై నమ్మకం.. విశ్వా సంతోనే ఇన్ని నెలలు నుంచీ ఎదురుచూ స్తున్నామన్నారు. మేమంతా వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్యసహాయకులుగా ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న యాభై ఏళ్ళు దాటిన వాళ్ళమని, కోర్టు ఆదేశం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు వెయ్యి మందిని ఒక్కసారిగా విధులు నుంచి తొలగించడంతో హఠాత్తుగా రోడ్డున పడిపోయామన్నారు. నెలలు గడుస్తున్నా నేటికీ విధుల్లోకి తీసుకోలేదు. కానీ, మెరిట్ లో వున్నా వారికి ఎటువంటి అన్యాయం జరగదని అంటున్న ఉన్నతాధికారుల మాటల ఊరటతో తప్పకుండా తమకు న్యాయం జరుగుతుందని ఎదురుచూపులే చూస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య పరంగా సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొవడం తమకు నిత్యకృత్యమేనని, ప్రపంచాన్నే గడగడలాడించిన కఠోర కరోనా ను సైతం ఎదుర్కొవడంలో ప్రాణా లకు తెగించే పనిచేసామని, విజయవాడ ఒక్క సారిగా ముంపుకు గురై మునిగిపోతుంటే యుద్ధ భూమిలో సైనికుల్లా ఎలాంటి అంటు రోగాలు రాకుండా అహర్నిశలు శ్రమిం చామన్నారు. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు మేము చేసే సేవలు అనంతమన్నారు. ఉద్యోగాలు కోల్పో యినా సేవే దైవంగా స్వచ్ఛంధ సేవ చెయ్యా లన్న తలంపుతో విశాఖపట్నంలో ప్రభుత్వం ఇటీవల చేపట్టిన అంతర్జాతీయ యోగ దినోత్సవ విజయం కోసం స్వచ్ఛంద్ధంగా సేవలం దించామన్నారు. విధిలేక కొందరు న్యాయస్థానానికెళ్లినా... ఉద్యోగాలు కోల్పోవడంతో తమ బ్రతుకులు

ఏమైపోతాయోననే భయంతో కొందరు భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ప్రభుత్వం మంచి చేస్తుందంటే కేసును సైతం వాపస్ తీసుకోవడానికి కూడా వారు సిద్ధంగా వున్నారని ప్రసాద్ వెల్లడించారు. అయితే మెరిట్ లో వున్నా వారికి ఎలాంటి ఇబ్బంది లేదని, తప్పకుండా తిరిగి ఉద్యోగాలు ఇస్తామన్న అధికారుల మాటకు కట్టుబడే వారుండ"పోయా రన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో దయార్ద్ర హృదయంతో ముందుకొచ్చి అందరికీ న్యాయం చేస్తానంటే, కోర్టులు లేవు, కేసులూ లేవని తమకు కావాల్సింది ఉద్యోగాలేనని వారు వేడు కుంటున్నారు. ముఖ్యంగా, వైద్య ఆరోగ్యశాఖలో గ్రామీణ స్థాయిలో కీలక భూమిక పోషించే ఆరో గ్య సహాయకులకు ఇప్పటికైనా ప్రభుత్వం కనిక రించి త్వరితగతిన తిరిగి ఉద్యోగాలిచ్చి ఆకలితో అలమటిస్తున్న మరి కుటుంబాలను ఆదుకోవాలని వారు కన్నీళ్లతో అభ్యర్థిస్తున్నారు. చిరుద్యో గులమైన తాము ఉద్యోగాలను కోల్పో వడంతో కుటుంబాలు అన్ని విధాలుగా చిన్నా భిన్నమై రోడ్డున పడిపోయాయని వారు రోదిస్తున్నారు.

# తప్పుడు ప్రకటనలు మానుకోవాలి : వై.సి.పి.

వై.సి.పి మండల నాయకులు సమావేశం

-మేము అందరం వై.సి.పి.పార్టీలో ఉన్నాం బి.జె.పి. పార్టీలోకి వెళ్లలేదు





**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.4 :** మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని అన్నవరం గ్రామంలో శుక్రవారం బూత్ కన్వీనర్లు కుంజా చిన్న రాముడు,కుంజా రాజు అధ్యక్షుతన లో వై.సీ.పీ మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం లో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు మాట్లాడుతూ బీ.జే.పీ.కు సంబందించిన ఒక వ్యక్తి అన్నవరం గ్రామానికి వెళ్లి టేకులబోరులో స్వచంద సంస్థ మీటింగ్ ఉందని,ఆ మీటింగ్‌కు వచ్చినట్లు అయితే గోదావరి వరదల సమయంలో మీకు నిత్యావసరాలు టార్పాలిన్ లు,దోమ తెరలు, ఇస్తారని చెప్పడంతో నిజమే కదా అని నమ్మిన కొంతమంది ఆ మీటింగ్,కు వెళ్ళారు.అక్కడ బీజేపీ కు సంబందించిన నాయకులు కొంతమంది ఉంటే వారికీ పోలవరం ముంపులో మా అన్నవరం గ్రామాన్ని చేర్చాలని ఒక మెమోరాండం ఇవ్వడం జరిగిందని, దానిని ఆసరాగా చేసుకొని బి.జె.పి.ఐ.వి.వి.ప్రసాద్ తప్పుడు ప్రకటన చేశారని,ఎవరు బీజేపీ పార్టీలోకి వెళ్లలేదని ఇటువంటి తప్పుడు ప్రకటనలు మాను కోవాలని వారన్నారు. మేమంతా వైసీపీ లోనే ఉన్నామని మాకు ఐ.వి.వి.ప్రసాద్ చెప్పింది.ఒకటి ప్రసాద్ చేసింది.మరొక ఒకటి ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తే చూస్తూ ఊరుకోమని జాగ్రత్తగా ఉండాలని వారన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,ఎస్.సి.సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,ఆర్.టి.ఐ.విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,ఎస్.సి.సెల్ నాయకులు మాచర్ల వెంగలరవు,మండల నాయకులు మోడెం నరేష్,చీమల కాంతారావు,మడకం కన్నారావు, ముత్యాల జైరాజు,మహిళా కార్యకర్తలు కొవ్వశి వెంకమ్మ, కుంజా బుల్లెమ్మా,మాజీ సర్పంచ్ మడకం జోగామ్మ,బురక లక్ష్మి,బురక దుర్గరావు,బురక నాగయ్య,బురక రమేష్, బురక ముత్తయ్య,బేతి సారయ్య,బురక అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి : ఎఐటియుసి పిలుపు



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జులై 4 :** నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 9 వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి నాయకులు పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి ఏరియా కార్యకర్తల సమావేశం స్థానిక సిపాయిపేట లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సమావేశానికి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్ లను తెచ్చిందని,రాష్ట్ర ప్రభుత్వం పది గంటల పనిదినాన్ని తెచ్చి కార్మికులపై పనిభారం పెంచుతున్నదని , ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనీ , వాటిపై కార్మికులు పోరాడుతారని అన్నారు. కార్మికులను వెట్టి చాకిరీ చేయించే ప్రైవేటీకరణకు , కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదిక , సంయుక్త కిసాన్ మంచ్ ఇచ్చిన పిలుపు మేరకు జులై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని ,కనీసవేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ , విశాఖ ఉక్కు ప్రవేటీకరణ ప్రయత్నాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు , భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , తదితరులు మాట్లాడుతూ జులై 9 వ తేదీ సమ్మెలో అనుబంధ సంఘాల సభ్యులు అందరూ పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో ఏరియా కమిటీ నాయకులు మాదాసు సత్యనారాయణ, యాండ్రపు ఆంజనేయులు, కుంచె ఏడుకొండలు, పాతాళ నాగేశ్వరరావు, పిట్టా సాగర్ బాబు, కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు , ఉప్పాటి నాగరాజు, మండేల్లి సత్యనారాయణ, రౌతు రాజేష్, ధనాలరవి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులానికి ఆహ్వానం : జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి



**అమలాపురం పెన్ పవర్ జూలై 4 :** ఉమ్మడి జిల్లాలోని మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి తెలిపారు. మహాత్మా జ్యోతిభాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వతరగతి వరకు,మిగిలిన ఖాళీలకుగాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జిల్లాలోని 2 గురుకుల పాఠశాలలో అమలాపురం (ఫిషర్మేన్ (బాలురు), రామచంద్రపురం (బాలికలు), తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం (బాలికలు), అనపర్తి (బాలురు), కాకినాడ జిల్లాలోని పెద్దాపురం (బాలురు), పిఠాపురం (బాలికలు), తుని (బాలురు), కరప (బాలురు) బీసీ గురుకుల పాఠశాలల యందు ఉన్న ఖాళీలకుగాను అర్హులైన అభ్యర్థులు ఈనెల 7న జరిగే ప్రవేశ పరీక్ష యందు మెరిట్ ఆధారంగా మిగిలిన సీట్లను భర్తీ చెయ్యడం జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్షలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పాఠశాలలకు, అమలాపురం రూరల్ మండలం సమనస గురుకుల పాఠశాల యందు, తూర్పుగోదావరి జిల్లా పాఠశాలలకు ,రాజమహేంద్రవరంలోని బొమ్మూరు గురుకుల పాఠశాల యందు, కాకినాడ జిల్లా పాఠశాలలకు గాను పెద్దాపురం గురుకుల పాఠశాల యందు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు గురుకుల పాఠశాలలోని సంబంధింత ప్రిన్సిపాల్స్ ను మరియు ఆయా పాఠశాలలోని ఆఫీస్ కార్యాలయాల యందు సంప్రదించవలెనని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు అధిక ఆదాయం



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 4 :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతులు ఆదాయం పొందాలని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల, తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండల వ్యవసాయ అధికారిని నాగం సుధా మాధురి అధ్యక్షుతన జరిగిన సి హెచ్ సి వ్యవసాయ యాంత్రీకరణ కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా కిసాన్ డ్రోన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రైతులకు తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేసారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రైతులకు డ్రోన్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం వ్యవసాయ శాఖ ఏడిఏ, ఎన్.దైవకుమార్, కిర్లంపూడి మండలం ఎంపీడీఓ హరికృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, కిర్లంపూడి మండలం కూటమి నాయకులు, ఎ.ఇ.ఓ. ఆకుల సురేష్ జగపతినగర గ్రామ వ్యవసాయ సహాయకులు మళ్ల రామకృష్ణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి సమస్యలన్నీ పరిష్కరిస్తాం : అమలాపురం సూపరిండెంట్ ఇంజనీర్ రాజేశ్వరి

**ఆలమూరు, పెన్ పవర్,జూలై 04 :** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని ఏపీ ఈపీడీసీఎల్ అమలాపురం సూపరిండెంట్ ఇంజనీర్ బి రాజేశ్వరి తెలిపారు. శు క్రవారం ఆలమూరు విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమావేశానికి 18 గ్రామాల నుంచి నాయకులు, ప్రజలు హాజరయ్యారు. వీరంతా విద్యుత్ శాఖ పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్ల బాబు, టిడిపి మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు మాట్లాడుతూ ఛార్జ్ తీసుకున్న 24 గంటల్లోనే సూపరిండెంట్ ఇంజనీర్ ఆలమూరులో సమావేశం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు లో వోల్టేజి సమస్య, సిబ్బంది కొరతపై విద్యుత్ అధికారులను నిలదీశారు. పెదపల్ల సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహెర్, తెలుగుదేశం నాయకులు నామాల వెంకటేష్ తదితరులు తమ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ఐరన్ పోల్స్ స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. మడికి తెలుగుదేశం నాయకులు గ్రామంలో లో వోల్టేజి సమస్య పరిష్కారం, విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వినతి పత్రం అందజేశారు. సంధిపూడి జనసేన నాయకులు తోట వెంకటేశ్వర్లు తదితరులు తమ గ్రామంలో వోల్టేజీ సమస్య పరిష్కరించాలని కోరారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపివేయాలి



-అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల్లో కర్నాకుల డిమాండ్.

కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 4:కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపివేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ఆదివాసీల కోసం,గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కర్ణాకులు వీరాంజనేయులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఎవరికోసం అయితే పోరాటం చేసి అడవి సంపదను కాపాడుకుంటూ వచ్చాడో అలాంటి గిరిజనులను, అమాయక ప్రజలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపి వేస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ అనేది కేవలం అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికే ప్రధాన కారణమని కర్నాకుల అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బి.రమేష్, పిడిఎస్‌యు(వి) రాష్ట్ర కార్యదర్శి, కె.సతీష్, ఎఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, డాన్ శ్రీను, కర్నాకుల సూరిబాబు, తోట వెంకన్న,కర్రి కుట్టయ్య, అధిక సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన...



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై4:** ఏజెన్సీలో వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన... ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సూచించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాల కార ణంగా వాగులు,కాలువలు పొంగే ప్రమాదం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయ కూడదని హెచ్చరించారు.ఏజెన్సీలోని ఏడు మండలాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్న పరిస్థితిని ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు అధికారులను సంప్రదిం చాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ డిపో వద్ద ధర్నా



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 4 :** తాడేపల్లి గూడెం ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఛోడగిరి వెంకటరమణ, కార్యదర్శి కే శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులు గా రీజనల్ సభ్యులు శేఖర్, ఏఐటీయూసీ ఏరియా ప్రెసిడెంట్ ఓవి.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య కు అనుగుణంగా 3000 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం సక్సెస్ కావాలంటే , కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని కోరారు. అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులందరకీ పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు ఇవ్వాలని, సంస్థ లో ఖాళీగా ఉన్న పది వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని అనారు. ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ నే సొంతంగా కొనుగోలు చేయాలని, వాటిని సంస్థ సిబ్బంది తోనే నిర్వహించాలని, పెండింగ్ డి ఎ లు, బకాయిలతో సహా చెల్లించాలని వివరించారు. డబుల్ డ్యూటీ చేసే సిబ్బంది డిడి అమౌంట్ పెంచాలని, కాలం చెల్లిన బస్ ల బ్రేక్డౌన్ కు గ్యారేజ్ సిబ్బంది ని భాద్యులును చేసి అక్రమ చార్జ్ షీట్ లు ఇచ్చేవిధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ లో ఉన్న సిబ్బంది, రిటైర్డ్ ఎంప్లాయీస్ కు పాత వైద్యవిధానం కోసం రిఫరల్ హాస్పిటల్ ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలని వక్తలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో భాషా, శివ, సువర్ణ రాజు, మురళి, ఆర్ ఎల్ కుమారి, నరసింహులు, శ్రీను, సలీషా, ప్రకాష్, బీపీ రాజు సభ్యులు పాల్గొన్నారు.

# ఉదార స్వభావాన్ని చాటుకున్న చిన్నారులు



**కొత్తపేట పెన్ పవర్ జూలై 4 :** మంచి మనసులతో ముందుకు వచ్చిన వాడపాలెం గ్రామ హైస్కూల్ విద్యార్థులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అమలాపురం వీరభద్రం చికిత్స కోసం హైదరాబాద్‌లో చేరిన నేపథ్యంలో, ఆయనకు అవసరమైన వైద్యం కోసం సుమారు 35 లక్షలు రూపాయలు,ఖర్చవుతుందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. దాతలు సాయం చేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తికి స్పందించిన వాడపాలెం హైస్కూల్ విద్యార్థులు 12,000 రూ,- స్వయంగా సమకూర్చారు. విద్యార్థుల చర్యకు గ్రామస్థుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. అలాగే గ్రామ సర్పంచ్ త్సామా బాబు గారు కూడా 10,000 రూ,- ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని సర్పంచ్ త్సామా బాబు, బండారు బులితాత ఆధ్వర్యంలో బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్నారుల మానవతా ధృక్పథం గ్రామంలో ప్రతి ఒక్కరినీ అలరించింది. వీరభద్రంకు వైద్యం కొనసాగించేందుకు ఇంకా ఎంతో మొత్తం అవసరమై ఉన్న నేపథ్యంలో, ఇంకా దాతలు ముందుకు రావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# జగన్నాథుడిని ప్రజల బాగు రాష్ట్రం అభివృద్ధి కోసం కోరుకున్న





హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 04** :టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వా మి వారి రథయాత్ర మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు జగన్నాథ స్వామి శ్రీ రాముని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాం డురంగ స్వామి ఆలయం, పాయకరావుపేట తరపున హెూం శాఖా మంత్రి వంగలపూడి అనిత గారు, ఆలయ ఈఓ దివ్య తేజ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారిని దేవదా య శాఖ జిల్లా సహాయ కమీషనర్ టి అన్న పూర్ణ, ఆలయ ఈఓ టి రాజ గోపాల్ రెడ్డి, అర్చకులు జగన్నాథాచార్యులు, రంగన్నాధచా ర్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, దర్శ నం అనంతరం వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందచేశారు. శ్రీరాముని రూపంలో ఉన్న జగ న్నాథుడిని దర్శించుకున్నందుకు చాలా ఆనం దంగా ఉందని, ప్రజల బాగు రాష్ట్రం అభివృద్ధి కోసం కోరుకున్నట్టు అనిత అన్నారు. అనం తరం శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం, రామ తీర్థం సహాయ కమిషనర్ మరియు ఈఓ వై.శ్రీని వాసరావు దంపతులు, సీనియర్ అసిస్టెంట్ డి రామారావు, స్థానాచార్యులు గొడవర్తి నరసిం హాచార్యులు ప్రధానార్చకులు ఖండవిల్లి కిరణ్ కుమార్ గారు రామతీర్థం దేవస్థానం నుండి స్వా మివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మ ధ్యాహ్నం 1200 భక్తులకు అన్న ప్రసాద వితరణ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## చింతపల్లి టిడిపి నాయకులను విస్మరిస్తున్న అధిష్టానం

- టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ . ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 4:**-చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మూడు మండలాల టిడిపి సీనియర్ నాయకులను పార్టీ అధిష్టానం విస్మరిస్తుందని మాజీ మండల అధ్యక్షుడుబేరాసత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పదవుల్లో కేవలం జిమాడుగుల, పాడేరు మండలాలకు చెందిన నాయకులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. చింతపల్లి , జికే విధి , కొయ్యూరు మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులను అధిష్టానం పట్టించుకోవడంలేదన్నారు. చింతపల్లి మార్కెట్ కమిటీ ని కూడా నేటి వరకు భర్తీ చేయలేదని, పార్టీ పదవులు సైతం పాడేరు, జి మాడుగుల మండలాలకు చెందినటువంటి నాయకులకు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు. తాజాగానిర్వహిస్తున్నటువంటి గ్రామ కమిటీ ఎన్నికల్లోను మండల పరిశీలకుడు క్షేత్రస్థాయి లో ఎన్నికల నిర్వహించడం లేదన్నారు. గ్రామాలకు రహదారులు లేవని, గ్రామాలకు వెళ్లకుండానే ప్రధాన కేంద్రాల్లో వారికి నచ్చిన వ్యక్తులను గ్రామ కమిటీలుగా నియమించి తూతూ మంత్రంగా ఎన్నికలను నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా పాడేరు నియోజకవర్గంలో టిడిపి పార్టీ బలహీన పడుతుందని తెలిపారు. సీనియర్లను పరిగణలోకి తీసుకొని పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలంటే అన్ని వర్గాల టిడిపి నాయకులను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వర్గ విభేదాలకు తావివ్వకుండా పార్టీని ముందుకు నడిపించాలని వారు కోరారు. అధిష్టానం పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించరాదని, క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకొని వెళ్లాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సత్తిబాబు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మహాసభలు కీలకం



- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ.

**చింతపల్లిపెన్ పవర్ జూలై 4:**- భారత కమ్యూనిస్ట్ మహాసభలునిర్వహించుకోవడం ద్వారానే పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు వీలు పడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవన్ లో నిర్వహించిన అల్లూరి జిల్లా సమితి సమావేశానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలసి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోనే గాక జాతీయస్థాయిలోను శాఖలు, మహాసభల ద్వారానే పార్టీని మరింత బలోపేతం చేసుకునే వీలుంటుందన్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులు కార్యచరణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదే క్రమంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పెంపును తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీ తో చేసుకున్న సోలార్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే సర్దుబాటు చార్జీల పేరిట విద్యుత్ చార్జీలను నాలుగుసార్లు పెంచి ప్రజలపై15,485 కోట్ల భారం మోపారని ఆరోపించారు. కార్మికుల హక్కులు కాలరాసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ నెల 9న నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మికులు, కర్షకులు, రైతులు కలసి రావాలని, ఈ సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర విష్ణుమూర్తి, షేక్ రహిమాన్, గంజారి రమణ, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, రావణాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఇరువాడ సత్యవేణి, జిత్తు కుమార్, కూడా రాధాకృష్ణ, పోత్తూరు చిన్నారావు, కొర్ర మల్లేశ్వరరావు, గొల్లోరి కామేశ్వరరావు, ఇరువాడ దేముడు, దుంబ్రిగూడ మండల కార్యదర్శి రాజుబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 209 మంది విద్యార్థులకు 15 లక్షల రూపాయలు స్కాలర్షిప్స్ జేబీ ఫౌండేషన్





ముఖ్య అతిథి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 04** :జె బి ఫౌండేషన్ ద్వారా ఇంటర్ మరియు డిగ్రీ లలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 209 మంది విద్యా ర్థులకు 15 లక్షల రూపాయలు స్కాలర్షిప్స్ ను అందజేసిన జేబీ ఫౌండేషన్ అతి చిన్న వయ సులో జె బి ఫౌండేషన్ ఏర్పాటు చేసి స్వదేశా నికి సేవలు అందిస్తున్న రోహన్ దేవిడ్లను సన్మానించిన ఎమ్మెల్యే,ఆక్సిజన్ టవర్స్ లో జె బి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడి యట్ , డిగ్రీ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను జె బి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గ చేతుల మీదగా అందజేశారు . బి వి కే కాలేజ్, ఎ వి ఎన్ కాలేజీ ,గవర్నమెంట్ ఉమెన్స్ కృష్ణ కాలేజీ, కృష్ణా కాలేజ్ ల నుంచి సుమారు 209 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా స్కాలర్షిప్స్ ను అందజేశారు. ఇంటర్ మరియు డిగ్రీలలో,అత్యున్నత మార్కులు సంపాదించిన మరియు ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఫౌండేషన్ ద్వారా సుమారు 15 లక్షల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించడానికి దోహదపడుతుందని , ప్రతి ఒక్కరూ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన రోహన్ ,దేవిడ్ల స్ఫూర్తితో ఉన్నత స్థానానికి ఎదిగి మరొకరు సహాయపడే విధంగా విజయం సాధించాలని తెలిపారు. తమ %ాజ\% కాలేజీ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విద్యను అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుం దనీ అన్నారు. కెనడాలో నివసిస్తున్నప్ప టికీ స్వదేశానికి సహకరించాలని , ఫౌండేషన్ ఏర్పాటుకు సహకరించిన శ్రీమతి సాయి గారి నీ, శ్రీమతి శైలజ గారిని మరియు రోహన్ దేవిడ్లను సాలువ వేసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందించారు .
ఈ కార్యక్రమంలో బివికె ప్రిన్సిపాల్ రత్న శేఖర్ , ఏవిఎన్ ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు గారు, గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ మంజుల గారు, కృష్ణా కాలేజ్ వైన్స్ ప్రిన్సిపాల్ జయ గారు మరియు శ్రీమతి రజని గారు, శ్రీ చీకటి రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు...

## గ్రూప్-2, గ్రేడ్-2 ఉద్యోగులకు నేడు సీపీటీ పరీక్ష



- ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 04** :ఇటీవల వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితు లైన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని గ్రేడ్-2 ఉద్యోగులకు, గ్రూప్ -2 ద్వారా ఎంపికైన ఉద్యో గులకు శనివారం మూడు సెక్షన్లలో సీపీటీ కం ప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు పరీక్ష జరుగుతుం దని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధి కారి బీహెచ్ భవానీ శంకర్ తెలిపారు. ఎగ్జామ్ సెక్షన్, లైజనింగ్ అధికారులతో శు క్రవారం ఉదయం తన ఛాంబర్లో సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. మొదటి సెక్షన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండో సెక్షన్ 1.00 నుంచి 2.00 గంటల వరకు, మూడోది 4.30 నుంచి 5.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. గాజు వాకలోని ఎస్.ఎస్. సొల్యూషన్స్ కేంద్రంలో జరిగే పరీక్షకు 186 మంది అభ్యర్థులు హాజ రవుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారు లు అప్రమత్తంగా ఉండాలని, పరీక్షను విజయ వంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, గుర్తింపు కలిగిన ధృవీకరణ కార్డు తీసుకురావాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హితవు పలికారు. ఎగ్జామ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్యామ్ ప్రసాద్, లైజనింగ్ అధికారి సూర్యకళ, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## డిసెంబరులో విశాఖ ఉత్సవ్: గంటాలి

- తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి
- పాండ్రంగిలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు
- పద్మనాభం సందర్శనీయ ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ : మంత్రి దుర్గేష్





**పద్మనాభం, పెన్ పవర్ జులై 04.** :అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంగిలో ఆయన 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టూరిజం మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే మానవ హక్కుల కోసం అల్లూరి పోరాడారని గుర్తు చేశారు. అల్లూరి మ్యూజి యం.. అనంత పద్మనాభస్వామి ఆలయం.. పొట్నూరులోని శ్రీ కృష్ణ దేవరాయల విజయ స్తూపం.బ్రిటీషర్లతో పోరాడిన చిన్న విజయరా మరాజు సమాధి.. గుడిలోవ ఆలయం.. అయి దు ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులను తీసుకు రావడం ద్వారా విశాఖను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు.
తెలంగాణను మించి ఏపీలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసుకునే అవకాశముందని సినిమా టోగ్రఫి మంత్రి దుర్గేష్ అన్నారు. సినిమా ఆదా యం కూడా ఏపీ నుంచే ఎక్కువగా వస్తుందని తెలిపారు. విశాఖలో స్టూడియోలు.. రికార్డింగ్, రీ రికార్డింగ్ థియేటర్లు.. వస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్స హించే ప్రయత్నంలో భాగంగా ఫిల్మ్ నగర్ కల్చ రల్ సెంటర్ కు 5 ఎకరాలు ఇప్పటికే మంజూరు చేశామని, ఈనెల 9 న జరిగే కేబినెట్ లో సాధ్య మైనంత ఎక్కువ కాలానికి లీజు నిర్ణయిస్తామని పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి అందించే పరిశ్రమ టూరిజం ఒక్కటేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు తెలిపారు. డిసెంబరులో విశాఖ ఉత్సవ్.. నవంబరులో భీమిలి ఉత్సవ్ నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల పాండ్రంగి బ్రిడ్జి త్వరలోనే పూర్తి చేస్తామ న్నారు.ప్రతి ఏటా భరతమాత పండుగ: పి.వి. ఎన్. మాధవ్,పాండ్రంగిలో భరతమాతకు ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ చెప్పారు. గ్రామంలో ఏటా జరిగే జాతరల మాదిరిగానే భరతమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన అల్లూరి సదా స్మరనీయుడని పేర్కొన్నారు.చెరువు అభివృద్ధికి శంకుస్థాపన అల్లూరి మ్యూజియం సమీపంలోని చెరువు అభివృద్ధికి మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్. మాధవ్ శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, టూరిజం అధికారులు జగదీష్, మాధవి, బసంత్, కూటమి నాయకులు పరశురామరాజు, కోరాడ రమణ, కె. దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన రామస్వామి నాయుడు, రామరాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం భవనంలో అల్లూరి జయంతి వేడుకలు.



**అరకులోయ పెన్ పవర్ 4:**విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి కార్యక్రమన్నీ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ఆధ్వర్యంలో అరకువేలి గిరిజన భవన్లో నిర్వహించడం జరిగింది. ఆదివాసులకు అడవిభూమి ఆదివాసులకు హక్కుగా ఉండాలని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్పపోరటాయోదుడని అతని ఆశయ సాధనకు ఇప్పుడూ యువత ఆదర్శంగా తీసుకుని ఆదివాసుల హక్కులు,చట్టాలు అమలుకు కేంద్ర బిజెపి రాష్ట్ర టిడిపి కూటమి ఆదివాసీ వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పిలుపిచ్చారు అనంతరం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అదని గ్రీన్ ఎనర్జీ సంస్థ తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగా వాట్స్ నుండి 1800 మెగా వాట్స్ వరకు పెంచూతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో 51 తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్. 51జీఓ రాష్ట్ర ప్రభుత్వం పీసా ,1/70 ,అటవిహక్కుల చట్టానికి వ్యతిరేకంగా విడుదల చేసిందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి.బాక్సైట్ నిక్షేపాలు ఏపీ ఎంఎండీసీ, జాతీయ అల్యూమినియం అభివృద్ధి సంస్థ కేటాయింపుపై ప్రభుత్వ వైఖరి ప్రకటించాలలని డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలనీ వర్షాకాలంలో వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు.పాడేరు మెడికల్ కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి ఈ ఏడాదినుండి 100 మెడికల్ కాలేజీ సీట్లకు అనుమతి ఇవ్వాలి.గిరిజన యూనివర్సిటీ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలీ.జన్మన్ యోజన గృహ నిర్మాణనికి యూనిట్ ఖరీదు 10 లక్షలు రూపాయలు పెంచాలి.గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో ఆరోగ్య కార్యకర్తలు వెంటనే నియమించలి ఆదివాసీ విద్యార్థుల ఆరోగ్యా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం అరకువేలి మండలకార్యదర్శి జి,బుజ్జిబాబు గిరిజన సంఘం నాయకులు కె. రామారావు సి, ఐ టీ యూ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను ఓడించడం ఎవరి తరం కాదు

- వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

**కాకినాడ:** పెన్ పవర్,జులై 4 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం సన్నాహక సమావేశం శుక్రవారం కాకినాడ సిటీ నియోజకవర్గంలో నిర్వహించారు. దార్వంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ..-చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజల్ని మోసం చేసి మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచారు. ప్రజల్ని మోసం చేసే నాయకుడు కాదు వైయస్ జగన్. చంద్రబాబు గెలిచిన ప్రతిసారి దొంగ హామీలు ఇచ్చాడు. తూతూ మంత్రంగా ఈసారి కూడా చంద్రబాబు పధకాలు అమలు చేస్తాడు. చంద్రబాబు తూతూ పథకాలకు పవన్ కళ్యాణ్ మద్దతు పలికి వచ్చే ఎన్నికలకు వెళ్తారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసంపై ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పిచాలి. బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం తో ప్రతి ఇంటికి వెళ్తాం. వైయస్ జగన్ అమలు చేసిన పథకాల వల్ల ఎంత మేలు జరిగింది..చంద్రబాబు పథకాల వల్ల ఏం మేలు జరిగిందో ప్రజలకు తెలియజేస్తాం. వైయస్ జగన్ ప్రజల మధ్యకు రావడం తో...కూటమి నేతలకు దడ పట్టుకుంది. చంద్రబాబు మోసగాడు అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కానీ చంద్రబాబు తో పథకాలు అమలు చేయిస్తానని పవన్ కళ్యాణ చెప్పడంతో ప్రజలు నమ్మి కూటమికి ఓట్లు వేశారు. చంద్రబాబు లానే..పవన్ కళ్యాణ్ కూడా ప్రజల్ని మోసం చేశాడు-అని ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఫైర్ అయ్యారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులకు ఉషాశ్రీ చరణ్ పరామర్శ

**శ్రీ సత్యసాయి జిల్లా:** పెన్ పవర్,జులై 4మంత్రి సవిత ప్రాతినిధ్యం వహిస్తున్న పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి కస్తూర్బా బాలికల వసతి గృహంలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి కేవీ ఉషాశ్రీచరణ్ పరామర్శించారు. కలుషిత ఆహారం తినడం వల్ల 20 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆసుపత్రికి తరలించకుండా వసతి గృహంలోనే అరకొర చికిత్స అందించడం, అధికారులు విద్యార్థినులను నేలపై పడుకోబెట్టి సెలైన్ బాటిళ్లు ఎక్కించడంతో మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వసతి గృహాల్లో ఆహార సురక్షిత ప్రమాణాలపై శ్రద్ధ చూపడం లేదని ఆమె మండిపడ్డారు. కాగా, మంత్రి సవిత పరామర్శకు వస్తున్నారంటూ పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. అక్కడ ఉన్న వైయస్ఆర్‌సీపీ నేతలపై టీడీపీ శ్రేణులు దౌర్జన్యం చేశారు. మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించి, ఓ విలేకరి సెల్ ఫోన్ పగులగొట్టారు. ఈ ఘటనపై మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు.

## ఎన్డీఏ నేతలను చూసి చంద్రబాబు సిగ్గు తెచ్చుకోవాలి

- వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్
- ఇద్దరు ఎంపీలున్న జేడీఎస్ కేంద్రం నుంచి మామిడి కొనుగోళ్ళపై హామీ పొందింది
- మా మద్దతుతోనే కేంద్రం ఉందనే చంద్రబాబు, పవన్ కేంద్రంకు కనీసం లేఖ కూడా రాయలేదు
- మామిడి రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి వారికి ఎంతమాత్రం లేదు
- మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి
- తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి: పెన్ పవర్,జులై 4:** మామిడి రైతులను ఆదుకునేందుకు పొరుగు రాష్ట్రాలకు చెందిన ఎన్డీఏ నేతలు చేస్తున్న ప్రయత్నాలను చూసైనా సీఎం చంద్రబాబు సిగ్గు తెచ్చుకోవాలని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి లోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం ఇద్దరు ఎంపీలున్న కర్ణాటక జేడీఎస్ పార్టీ నేత కుమారస్వామి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తమ రాష్ట్రం లోని మామిడిని కొనుగోలు చేయించుకునేందుకు కేంద్ర మంత్రి ద్వారా హామీ లేఖను సాధించారని అన్నారు. తమ మద్దతుతోనే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఎందుకు కేంద్రం ద్వారా ఈ మేరకు భరోసాను పొందలేక పోతున్నారని నిలదీశారు. కనీసం కేంద్రానికి లేఖ రాయాలనే ఆలోచన కూడా వారికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మామిడి రైతుల కష్టాలపై వారికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనేందుకు ఈ నిర్లక్ష్యమే నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

చిత్తూరు జిల్లాలో ఉన్న మాదిరిగానే పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోనూ మామిడి రైతులు కనీస గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. మామిడి రైతుల సమస్యలపై కర్నాటక లోని జేడీఎస్ పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి కుమారస్వామి దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతో పాటు తక్షణం తమ రాష్ట్రం లోని రైతులను ఆదుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీనిపై తక్షణం స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కర్నాటక రాష్ట్రం నుంచి 2.50 లక్షల టన్నుల మామిడిని కేజీ రూ.16లకు కొనుగోలు చేస్తామని హామీ ఇస్తూ అధికారికంగా లేఖ రాశారు. ఇద్దరు ఎంపీల మద్దతిచ్చిన జేడీఎస్ కి కేంద్రం స్పందిస్తే, 18 మంది ఎంపీల మద్దతిచ్చిన చంద్రబాబు, ముగ్గురు ఎంపీలతో మద్దతిచ్చిన పవన్ కళ్యాన్ ఎందుకు ఇలా ధైర్యంగా కేంద్రానికి లేఖ రాయడం లేదు? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ప్రజా సమస్యలపై పట్టించుకోవడం పూర్తిగా మానేశారు. సొంత జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా సీఎం చంద్రబాబు కనీస బాధ్యత తీసుకోవడం లేదు. ఒకపక్క రైతులు మద్దత ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కుప్పం వచ్చిన చంద్రబాబు, 2029కి పీ4తో రాష్ట్ర స్వరూపాన్నే మార్చేస్తానని గొప్పలు చెప్పుకుంటున్నాడు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మామిడి పంటను ఎక్కువగా పండిస్తారు. ఆ నియోజకవర్గంలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే టీడీపీ ఎమ్మెల్యే థామస్ మాత్రం కోట్ల రూపాయలు వెచ్చించి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ప్రజా సమస్యలపై మా పార్టీ ప్రశ్నిస్తే తోలు తీస్తాం, కాళ్లు విరిచేస్తాం అనడం, సూపర్ సిక్స్ గురించి అడిగితే నాలుక మందం అని భయపెట్టాలని చూస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేయాలనే ఉబలాటం తప్ప, ప్రజలకు ఈ ఏడాది పాలనలో ఒరగబెట్టింది శూన్యం. ప్రజా సమస్యలపై మా నాయకులు వైయస్ జగన్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. వంచన, వెన్నుపోటు, హింసతో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు.

**మద్దతుధర ఇస్తున్నామంటూ మాయమాటలు**

మామిడి పంటకు మద్ధతు ధర చెల్లించకపోవడంతో లక్షల హెక్టార్లలో పండించిన పంటను రోడ్డుపై పారబోసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా రాయలసీమలో మరీ ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల గోస వర్ణనాతీతంగా ఉంది. ప్రభుత్వం కేజీకి రూ.4 ల మద్దతు ధర ప్రకటించినప్పటికీ ఏ ఒక్కరికీ చెల్లించిన పాపానపోలేదు. ఒక్కో ఎకరాకి 60 నుంచి 80 టన్నుల మామిడి ఉత్పత్తి అవుతోంది. పంట బాగా పండినా మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మామిడి రైతుల సమస్యలపై గళమెత్తి ప్రభుత్వం మెడలు వంచడానికి ఈనెల 9న చిత్తూరు జిల్లా బంగారుపాళ్యెం వస్తానని వైయస్ జగన్ ప్రకటించగానే, ఆయన ఎందుకొస్తున్నారంటూ చంద్రబాబు చిందులు తొక్కుతున్నారు. వైయస్ జగన్ వస్తున్నారనే భయంతో పల్ప్ ప్యాక్టరీ యజమానులతో చంద్రబాబు సంప్రదింపులు జరిపి కేజీ మామిడిని రూ.8లకు కొనుగోలు చేయాలని ఆదేశించాడు. ప్రభుత్వం రూ.4లు మద్దతు ధర చెల్లిస్తుందని చెప్పాడు. అయినా ఇటు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించకపోవడం, ఇంకోవైపు పల్ప్ ఫ్యాక్టరీ యజమానులు కేజీ రూ.2లకు మించి కొనకపోవడంతో మామిడి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించింది.

**ఈనెల 9న చిత్తూరు జిల్లాకి వైయస్ జగన్**

ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా జూలై 9న మామిడి రైతులను పరామర్శించడానికి మా నాయకులు వైయస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యెం పర్యటనకు వస్తారు. చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకుల ఆగడాలు మరీ ఎక్కువైపోయాయి. వైయస్ఆర్‌సీపీ నాయకులను వేధిస్తున్నారు. మా నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డిలను లేకుండా చేస్తే నియోజకవర్గంలో పార్టీని లేకుండా చేయొచ్చనే భ్రమల్లో ఉన్నట్టున్నారు. వారి కలలు ఎప్పటికీ నెరవేరవు. జిల్లా అధ్యక్షుడిగా ఆ నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను కాపాడుకుంటాం.

# రూ.71.8 లక్షలతో అభివృద్ధి చేసిన ఎస్సీ హాస్టల్ ప్రారంభం గంటా





**భిమిలి, పెన్ పవర్,జులై 4** :విద్యా రంగానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పరదేశిపాలెంలో రూ.71.8 లక్షల దివీస్ ల్యాబ్స్ సి.ఎస్.ఆర్. నిధులతో మరమ్మతులు చేసిన ఎస్సీ బాలికల హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలిలోని 9 ఎస్సీ హాస్టల్స్ లో వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి ఉత్తమమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యా వ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా చేయడానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెబుతూ.. దివీస్ వంటి పరిశ్రమలు సి.ఎస్.ఆర్. నిధులతో హాస్టల్స్ లో అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నందుకు ఆయా యాజమాన్యాలను అభినందించారు. జీవితాలను మార్చగల శక్తి చదువుకు మాత్రమే ఉందని, బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడడం ద్వారా కుటుంబానికి.. ప్రభుత్వానికి.. మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దాన్ని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. దివీస్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీఎస్ఆర్ ప్రతినిధులు సురేష్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, గరే గుర్నాథ్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, వాంద్రాసి అప్పలరాజు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడంబాధాకరమని, పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే పి 4 లక్ష్యం ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 04 :** పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయడమే విజన్ 2047-పి 4 కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్ర 2047 కార్యక్రమం లో భాగంగా జిల్లా దార్శనికత కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి కమిటీ సమావేశన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సీ ఎస్ ఆర్ ప్రతినిధులతో జిల్లా ఇంచా ర్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్ మారియు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అన కాపల్లి లోకసభ సభ్యులు డాక్టర్ సీ ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , యలమంచిలి, మాడుగుల శాససభ్యులు బండారు సత్యనారా యణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి జి .రామారావు ప్రభు త్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి 4) పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఇంచార్జ్ మంత్రి, కలక్టర్, ఎం పి, శాసనసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ - స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గాల వారీగా బంగారు కుటుంబాల ను, మార్గదర్శులను గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ఆదాయం, కుటుంబ ఆ దాయాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై చర్చించుకున్నామన్నారు. ప్రత్యేకంగా వ్యవసా యం, సర్వీసు, ఇండస్ట్రీ రంగాల వారిగా అభి వృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నా రు. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వ యం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారని ఆయన పేర్కొన్నారు.విశాఖ జిల్లా తలసరి ఆదాయ. రూ.4లక్షలుగా ఉంటే.. అనకాపల్లి తలసరి ఆదాయం కేవలం రూ.2లక్షలకు పరిమితం కావడం బాధాకరమని, ఇంత వ్యత్యాసం ఉండటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి 4 కార్యక్రమం ద్వారా పేదరికంలో ఉండే వారికి ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమాజం లో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోబోతున్నామన్నారు. అనకాపల్లి జిల్లాలో 64,518 మంది బంగారు కుటుంబాలను గుర్తిం చగా, లక్ష మందికి పైగా కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా ప్రైవేట్ వ్యక్తుల ప్రోత్సాహం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాల్సిన అవస రం ఉందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగా ల్లో తోడ్పాటు అందించడం ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 2104 బంగా రు కుటుంబాలు గుర్తించి 1700 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. చదువుతో పాటుగా ఆర్థిక తోడ్పాటు అందించే లా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో ఎవరూ తీసుకొని వినూత్న కార్య క్రమం మన రాష్ట్రంలో రూపొందించామన్నారు. గతంలో జన్మ భూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం దేశ విదేశాల నుండి వచ్చారని, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో %చీ=×% లను గుర్తించి పేదరికం పట్ల పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులను ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.

అనంతరం ఈ ఆంశంపై కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడారు.

ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ సీ ఎం రమేష్, కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడు గుల శాససభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరాపు విజయ్ కుమార్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మల్లా సురేంద్ర బాబు, ప్రగాఢ నాగేశ్వరావు, పి వి జి కుమార్, పీలా గోవిందా రావు, బత్తుల తాతయ్య, డి అర్యో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి అల్లూరి128వ జయంతి వేడుకలు.








**చింతపల్లి పెన్ పవర్ జూలై 4 :**-స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరిసీతారామరాజు పోరాటపటిమచిరస్మరణీయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ఉద్యో గులు, విద్యార్థులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాత బస్ స్టాండ్లో తహసీల్దార్ టి. రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ఆదర్శ ప్రాదమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యూపి నరసింహరావు, వ్యవసాయ కార్యాలయం ఆవరణలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్, మండల కార్యదర్శి సాగిన చిరంజీవి అల్లూరి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను విడచి ఆదివాసీలపై బ్రిటిష్ పాలకుల దురా గతాలను భరించలేక వీరోచితంగా సీతారామరాజు పోరాడి అమరుడయ్యాడన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని, చింతపల్లి బ్రిటీష్ పోలీసు స్టేషన్ ఆధునీకరణ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. బయ్యపురెడ్డి, డాక్టర్ బాలహుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్ బాబు, బీఎన్ సందీప్ నాయక్, జోగారావు, డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, వైసీపీ నాయకులు జల్లి సుధాకర్, కంకిపాటి రామారావు, బూసరి కృష్ణ పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తి యువతకు మార్గదర్శకం..






**జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక..**

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జులై 4 :** అల్లూరి సీతారామరాజు త్యాగం, పోరాట పటిమ నేటి యువతకు మార్గదర్శకమని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నిస్వార్థంగా పోరాడిన గొప్ప సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన చూపిన వీరత్వం, త్యాగం అందరికీ ఆదర్శమని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హిమలత, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హేతుపద్దీకరణ పదోన్నతులు బదిలీలు పాఠశాల వర్గీకరణ తప్పుల తడకలు..

- ఏపిటిఎఫ్ పార్వతీపురం మరియు విజయనగరం జిల్లాల గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు ఆరోపణ...



**కురుపాం, పెన్ పవర్, జులై -04.** స్థానిక శివన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించిన జోగినాయుడు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలను 9 రకాలుగా వర్గీకరించడం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకము, అంతేకాకుండా కొత్తగా సృష్టించబడిన 4693 పీ.స్ హెడ్మాస్టర్ పోస్టులలో 30% డిఎస్సీకి 70% పదోన్నతుల ద్వారా నింపాలి. ఆ సర్వీసు నిబంధనను పాటించకపోవడం వలన 1998 డీఎస్సీ 2000 డీఎస్సీ ల ద్వారా నియమించబడినవీ ఎస్జీటీలకు పదోన్నత లేకపోవడం వలన వారికి తీవ్రంగా నష్టం జరిగింది. వారికి పదోన్నతులు ఇచ్చే మాటు%శీ%టే సెకండరీ గ్రేడ్ టీచర్లు ముఖ్యంగా మహిళలు గుమ్మ లక్ష్మిపురం, కురుపాం, సాలూరు మరియు కొమరాడ మండలాల్లోని కొండలు పట్టేవారు కాదు.

ఈ వేలాది పిఎస్ హెడ్మాస్టర్ పోస్టులను వివిధ సబ్జెక్టులకు చెందిన స్కూల్ అసిస్టెంట్ల ద్వారా నింపడం ఘోరమైన తప్పిదమని ఆయన ఆరోపించారు.

ఇది ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకము, అంతేకాకుండా బదిలీల్లో కూడా క్లస్టర్ వేకెన్సీ లను ముందుగానే ప్రకటించకపోవడం వలన చాలామంది సీనియర్లు నష్టపోయారు, బదిలీ సీనియారిటీ జాబితాలో ముందున్న వారికి మరియు బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ యంత్రాంగం దాటవేసింది, మొత్తము ఈ తప్పుదాలను అన్నిటిని సరి చేయకపోతే రాష్ట్ర విద్యాశాఖ యంత్రాంగం న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకుంటుందని ఆయన హెచ్చరించారు.

అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలను తొమ్మిది రకాలుగా ముక్కలు చేయటం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించేందుకు విముఖత చూపడం కూడా చాలా ప్రమాదానికి దారితీస్తుంది. వేలాది సంఖ్యలో ఉపాధ్యాయులు హేతుబద్ధీకరణకు గురవుతారు.

దీనివలన ఉపాధ్యాయ పోస్టులు వేలాదిగ గల్లంతవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఘనంగా అల్లూరి జయంతి నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఈరోజు విఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ మరియు ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ శాసనాన్ని వ్యతిరేకించి ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను అందరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన పోరాటం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, దామనపల్లి సర్పంచ్, అల్లూరి జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ,వైస్ ఎంపీపీ లోత దేముడు, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్,పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వసుపరి తిమోతి, మైనారిటీ వింగ్ మజీద్,కో ఆప్షన్ సభ్యులు దావీదు, వైసీపీ సీనియర్ నాయకులు పిండి రామకృష్ణ, వంతల చంటిబాబు,పాతూని లక్ష్మణ్, బొబ్బిలి వెంకట్రావు, కాకరి కేశవ్, దేశగిరి శంకర్, కంకిపాటి శ్రీరాములు, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, అరికట అంజి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు..



**గుమ్మలక్ష్మీపురం జులై 04 పెన్ పవర్.** మండలకేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు నిర్వహించిన ట్రైబల్ రైట్స్ ఫోరం(టిఆర్ఎఫ్) నాయకులు.

ఈ సందర్భంగా ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బాలోవరాజు మాట్లాడుతూ. అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వాళ్లతో పోరాటం చేసి ఆదివాసీలందరినీ ఐక్యమత్యంగా ఒకటిగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళతో పోరాటం చేసిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు అని గుర్తు చేసుకొన్నారు. ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మన హక్కులు చట్టాల్ని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరికి కూడా తెలియజేయాలని అల్లూరి సీతారామరాజు లాంటి పోరాటమాస్ఫూర్తి ప్రతి ఒక్కరీలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ యువతీ యువకులందరూ కూడా చెడు వ్యసనాలకు బానిసవకుండా ప్రతి ఒక్కరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి స్థానికంగా ఉన్న ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాతవరం లో ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు....







- అల్లూరి దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలి.....
- వైసీపీ సీనియర్ నేత పైల పోతురాజు......

**నాతవరం పెన్ పవర్ (జూన్ 04):** భారతదేశంలో బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజుని వైసీపీ సీనియర్ నేత,రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ బ్రిటీసర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజుని, భారత స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు,అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజుని ఆయన కొనియాడారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అన్యాయం, దోపిడికి వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత స్వతంత్ర పోరాటంలో గర్వించదగ్గ అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి,ధైర్యాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటువంటి మహనీయుడైన అల్లూరి సీతారామరాజును మనందరం స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,జడ్పిటిసి కాపారపు అప్పలనరస,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయకుమార్,సర్పంచ్ గొల్లగాని రాణి,ఎంఈఓ కామరెడ్డి వరహాలు బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,వైస్ చైర్మన్ కరక నవత, వర్తక సంఘం అధ్యక్షులు తూతిక నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ శ్రీను,టిడిపి యువ నాయకులు చింతకాయల శ్రీను,శెట్టి లచ్చబాబు,సీతారాం, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,స్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంగా కళాశాల ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. టి.ఎన్. రసూల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ టి.ఎన్. రసూల్ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల అధ్యాయమని, ఆయన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, బెంగాల్ విప్లవకారుల నుండి అల్లూరి ప్రేరణ పొందారని, బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని అన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి. గౌరీ శంకర్ మాట్లాడుతూ, అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసేందుకు చేసిన కృషి మరువలేనిదని, గిరిజనుల అటవీ హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల సారధ్యంలో అల్లూరి జయంతి వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 4:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన త్యాగాలను గుర్తు చేస్తూ, నేతలు మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం గిరిజన ప్రాంతాల్లో చెరగని ముద్ర వేసిందని వారు వ్యాఖ్యానించారు. "అల్లూరి ఒక వ్యక్తి కాదు, అది ఒక సమూహాశక్తి. ఆయన స్ఫూర్తితో నేడు కూడా మన్య ప్రాంతాల్లో ఎన్నో ఉద్యమాలు కొనసాగుతున్నాయి," అని నాయకులు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా, గిరిజనుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడిగా గుర్తించారు. ఆయన పేరుమీద ఏర్పాటు చేయబడిన జిల్లా గిరిజన ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, టిడిపి నాయకుడు ముక్కలి మహేష్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి, జనసేన వైస్ ప్రెసిడెంట్ బత్తుల సిద్ధార్థ్ మార్క్, రీమల పాల్, లకే రాము, ఎం. రామ్ కిరణ్ కుమార్, బి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్వీట్స్, పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది.

## 75 వ వార్డులో ఘనంగా సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్, జులై 04:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం 75వ వార్డ్ లో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 75 వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు పార్టీ అందించే సంక్షేమ కార్యక్రమాలు చేరుతున్నాయా, ఏ విధమైన సందేహాలు ఉన్నా వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో స్పందన తెలుసుకోవడానికి, రానున్న కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, 11440 కోట్లు కేంద్రం నుండి ,రాష్ట్రం నుంచి 2400 కోట్లు, మైన్స్, నీటి సరఫరా అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలోనే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ని లాభాల్లోకి వచ్చేటట్లు కృషి చేస్తున్నారని, ఆర్ నెంబర్ కలిగిన నిర్వాసితులకు ఉపాధికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మిగిలి ఉన్న నిర్వాసిత సోదరులకు వంద శాతం ఉపాధి దొరికేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని తెలిపారని వార్డ్ అధ్యక్షుడు నమ్మి అప్పారావు ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, వార్డు క్లస్టర్ ఇంచార్జి అండిబోయిన అప్పారావు, వార్డ్ నాయకులు నంబారు కనకరాజు, తోకాడ అప్పారావు, ఉరుకూటి అప్పారావు, సీరా వెంకట్రావు, ఉరుకూటి అప్పలరాజు, నంబారు సింహాద్రి , నక్క గంగరాజు, మొల్లి అప్పలనాయుడు, మొల్లి రమణ, కనితి సన్యాసమ్మ, పెద్దాడ సరోజిని, దొమ్మేటి సోమనాయుడు, కాకినాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన - గాజువాక టిడిపి శ్రేణులు




**గాజువాక పెన్ పవర్, జులై 04:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక టిడిపి కార్యాలయంలో గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాస్య సుంకాల నుంచి భారతదేశ పౌరులను విముక్తి కలిగించడానికి సాయుధ పోరాటమే శరణ్యమని నమ్మి గిరిజనులను చైతన్యపరచి వారిలో స్వాతంత్ర పోరాట కాంక్షను రగిలించి స్వతంత్ర ఉద్యమాన్ని నడిపిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ముఖ్యంగా నేటి యువత వారి ఆశయ సాధనలో కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ పరిశీలకులు ఎంవీఎస్ చౌదరి గాజువాక నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు తమిరే శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గుర్రం నూకరాజు , జాజుల గంగరాజు, దాట్ల శ్రీనివాసరాజు, తాతారావు తదితరులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి... ఏకలవ్యుడి పరిస్థితే... పవన్ సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో టీడీపీ జనసేన బీజేపీ కలిపి కూటమిగా ఏర్పడ్డాయి. వారి ఐక్యతే 164 సీట్లను సాధించి పెట్టింది. ఏడాదిగా పాలన సాఫీగా సజావుగా సాగుతోంది. అయితే కూటమిలో విభేదాలు ఉన్నాయని వార్తలు వచ్చినప్పుడల్లా అటు చంద్రబాబు ఇటు పవన్ వాటిని ఖండిస్తూనే ఉన్నారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదు రాష్ట్ర భవిష్యత్తు ప్రధానం అని పదే పదే చెబుతున్నారు.అయితే ఆచరణలో కూటమిలో సీఎన్ అలా ఉందా అన్న చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం పేరుతో ఒక్క టీడీపీ ఎమ్మెల్యేలే జనంలోకి వెళ్తున్నారు. మరి జనసేన బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు వెళ్ళడం లేదో లేక అది పూర్తిగా టీడీపీ కార్యక్రమంగా ఉంటే కనుక కూటమిలో మిత్రుల మధ్య గ్యాప్ ఉందన్న సంకేతం జనాల్లోకి వెళ్తుంది కదా అన్న చర్చ ఉంది.ఇలా చాలానే జరుగుతున్నాయి అని అంటున్నారు. సూపర్ సిక్స్ క్రెడిట్ ని కూడా టీడీపీ తీసుకుంటోంది అన్న భావన కూడా వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. ఇక బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు విష్ణు కుమార్ రాజు అయితే కూటమిలో బీజేపీ వాటా తేల్చాల్సిందే అని తాజాగా స్టేట్మెంట్ ఇచ్చేశారు. మరి ఇవన్నీ జరుగుతున్న వేళ ప్రకాశం జిల్లా పర్యటనలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నారు.

ఇంతకీ ఆయన ఏమన్నారు అంటే కూటమి అంటే పిడికిలి అని అభివర్ణించారు. అన్ని వేళ్ళూ ఉండాల్సిందే. ఏ వేలు లేకపోయినా ఏమీ చేయలేం, చివరికి అది ఏకలవ్యుడు మాదిరి పరిస్థితి అవుతుంది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంటే కూటమిలో ఐక్యత ముఖ్యమని పవన్ చెప్పారా అన్న చర్చ అయితే సాగుతోంది. మరో వైపు చూస్తే కనుక చంద్రబాబును జైలులో పెట్టినపుడు జనసేన నాయకులు ఏదేదో మాట్లాడితే తాను టీడీపీ పెద్ద పార్టీ అని వారికి సర్దిచెప్పాను అని పవన్ పాత విషయం ఇపుడు రివీల్ చేశారు.

అంటే బాబుని జైలులో పెడితే జనసేనను దానిని పొలిటికల్ అడ్వాంటేజ్ గా తీసుకోమని నాడు ఎవరైనా చెప్పారా అన్న చర్చ ఇపుడు వస్తోంది. ఇక చంద్రబాబుకు టీడీపీకి 2023లో తాను ఎందుకు అవుట్ రేట్ గా మద్దతు ఇవ్వాల్సి వచ్చిందో మరోసారి పరోక్షంగా పవన్ ఇలా వివరించే ప్రయత్నం చేశారా అన్న చర్చ వస్తోంది.కూటమిలో అందరూ ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని పవన్ అనడం విశేషం. టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నేతలు కలసి ఉండాలని అంతా ఐక్యంగా ఉంటేనే కూటమికి బలం అని పవన్ హితబోధ చేశారు. మరి సడెన్ గా పవన్ నోటి వెంట ఐక్యంగా ఉండాలని అంతా గౌరవించుకోవాలని మాటలు రావడం వెనక ఏమై ఉంటుంది అని అంతా డిస్కష్ చేస్తున్నారు.ఇంకో వైపు చూస్తే వైసీపీ నేతల మీద తనకు వ్యక్తిగతంగా కోపం ఏమీ లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. వారికి 11 సీట్లు వచ్చినా గౌరవిస్తామని అన్నారు. వారు సరైన తీరున విపక్ష పాత్ర పోషించాలని కోరారు. కూటమి ప్రభుత్వం తప్పులు ఏమైనా చేస్తే చెప్పాలని వాటిని సరిదిద్దుకుంటామని పవన్ చెప్పడం విశేషం.అంతే తప్ప రప్పా రప్పా అని కుత్తుకలు కోస్తామని అంటే ఎవరూ భయపడరని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే ఇబ్బందులు వచ్చాయని పవన్ అన్నారు. అనేక కేంద్ర పథకాలను సవ్యంగా వాడుకోలేదని దాని వల్ల జల్ జీవన్ మిషన్ లాంటివి ఆపేశారు అని ఆయన అన్నారు. మళ్ళీ వాటిని చంద్రబాబు తాను ఢిల్లీకి వెళ్ళి కేంద్ర పెద్దలతో మాట్లాడి ఆమోదించుకుని వచ్చామని ఆయన చెప్పుకొచ్చారు.కూటమి ప్రభుత్వం కక్షలు తీర్చుకునేది కాదని తప్పు చేస్తే శిక్షించే ప్రభుత్వం అని అన్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్ రాజకీయంగా చేసిన చాలా వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన విశాల దృక్పథంతో ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటారని అంటున్నారు. వాటిని అంతా అలాగే స్వీకరించాలని కూడా అంటున్నారు.

# జిల్లా పాలిటిక్స్: పడుతూ లేస్తూ.. 'పశ్చిమ' ప్రయాస



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి పాలన బాగుందన్న టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లాల రాజకీయాలు ఎలా ఉన్నాయి? అనేది కూడా ఆసక్తికర విషయం. ఎందుకంటే.. జిల్లాల్లో నాయకులు.. అక్కడి రాజకీయాలు బాగుం టేనే ప్రభుత్వంలో ఉన్నవారికి ప్రశాంతత.. మరిన్ని రూపాల్లో పాలనను ముందుకు తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఈ రకంగా చూసుకుంటే.. రాజకీయంగా టీడీపీకి మంచి పట్టున్న జిల్లా పశ్చిమ గోదావరి.. ఇక్కడ బలమైన నియోజకవర్గాలతో పాటు.. బలమైన నాయకులు కూడా ఉన్నారు.అంతేకాదు.. వరుసగా గెలిచే నియోజకవర్గాలు ఉండి, పాలకొల్లు వంటివి కూడా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఉన్నాయి. దీంతో వైసీపీ హవా సాగిన 2019 ఎన్నికల్లో టీడీపీ ఈ జిల్లాలో పట్టు నిలబెట్టుకుంది. గత ఎన్నికల విసయానికి వస్తే... మెజారిటీ సీట్లను జనసేనకు కేటాయించారు. ఫలితంగా పశ్చిమలో ఎక్కువగా జనసేన నాయకులు కనిపిస్తున్నారు. సరే.. గెలుపు ఓటములు ఎలా ఉన్నా.. పార్టీలు, జిల్లాలో రాజకీయాలు ఎలా ఉన్నాయన్నది చూస్తూ.. పడుతూ.. లేస్తూ.. అన్నట్టుగా పశ్చిమ ప్రయాస కనిపిస్తోంది.ఈ జిల్లాలో జనసేన నాయకులకు, టీడీపీ నాయకులకు మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి. ఈ విషయంపై గత కొన్నాళ్లుగా చర్చ సాగుతూనే ఉంది. అయితే.. పార్టీ నాయకులకు హైకమాండ్లుచేస్తున్న హెచ్చరికలు కలిసివచ్చి.. కొంత వరకు మౌనంగా ఉంటున్నారు. ముఖ్యంగా టికెట్లు త్యాగం చేశామని.. అయినా.. తమను పట్టించుకోవడం లేదని తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం బయటకు కూడా వచ్చింది. తాడేపల్లి గూడెం నియోజకవర్గం దీనికి ఉదాహరణ.అయినా.. కూడా అధిష్టానాలు మాత్రం నాయకులను కలిసి ఉండాలనే చెబుతున్నాయి. దీంతో అప్పుడ ప్పుడు ఇలాంటి ఘటనలు తెరమీదికి వస్తున్నా.. వెంటనే చల్లారుతున్నాయి. మళ్లీ సర్దుబాటు చేసుకుం టున్నారు. అయితే.. ఈ తరహా పరిస్థితి పార్టీలకు ఎలా ఉన్నా.. స్థానికంగా ఉన్న ప్రజలకు మాత్రం ఇబ్బందిగానే ఉంది. నాయకుల మధ్య సఖ్యత లేకపోతే.. రేపు ప్రజలు కూడా వారికి చేరువ కారు. వివాదాలు రావొచ్చు.. కానీ, అవి సుదీర్ఘకాలం కొనసాగితే కష్టమే. పశ్చిమలో పడుతూ..లేస్తున్నా.. ఇవి సుదీర్ఘకాలం కొనసాగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

# టెకీ ప్రపంచానికి ఓ ప్రత్యేక దేశం.. భారతీయుడి కల ప్రపంచాన్ని మార్చగలదా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచం మొత్తం మీద టెక్నాలజీ వృద్ధికి ఊపిరిలా నిలుస్తున్న రంగం ఐటీ రంగం. దీని అవసరాలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. ఎన్నో దేశాల్లో, నగరాల్లో ఐటీ పార్కులు, టెక్ హబ్‌లు ఏర్పడుతున్నాయి. అయితే ఈ రంగానికి కేవలం ఒక ప్రాంతం కాదు, ఓ ప్రత్యేక దేశం కావాలనే వినూత్న ఆలోచన ఎవరైనా చేశారా? ఈ అద్భుతమైన ఆలోచనను ఆచరణలో పెట్టే పనికి శ్రీకారం చుట్టారు ఓ ప్రవాస భారతీయుడు బాలాజీ శ్రీనివాసన్.

**బాలాజీ శ్రీనివాసన్ ఎవరు?**

తమిళనాడుకు చెందిన డాక్టర్ల కుటుంబంలో జన్మించిన బాలాజీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీలో డాక్టరేట్ చేశారు. ఆ తర్వాత బిట్‌కాయిన్, బ్లాక్‌చెయిన్ రంగాల్లో క్రియాశీలకంగా మారారు. 'జెనెటిక్ టెస్టింగ్' అనే స్టార్టప్‌ను స్థాపించి, అనంతరం ప్రముఖ క్రిప్టో కంపెనీలకు సీటీఓ గా కూడా పనిచేశారు. డిజిటల్ ప్రపంచంపై ఆయనకు విపరీతమైన నమ్మకం ఉంది.

**'నెట్‌వర్క్ స్టేట్' అనే విప్లవాత్మక ఆలోచన**

బాలాజీ శ్రీనివాసన్ ఎప్పుడో ఊహించిన ఒక విజన్ ఉంది. అది 'నెట్‌వర్క్ స్టేట్'. ఇది ఇంటర్నెట్ ఆధారంగా ఏర్పడిన ఓ డిజిటల్ దేశం. ఇది కేవలం ఆన్‌లైన్‌లో ఉండే సామాజిక వ్యవస్థ కాదు, భౌతికంగా కూడా ఉండే ఒక దేశం. ప్రభుత్వ నియంత్రణలకు అతీతంగా, ప్రగతిశీల ఆలోచనలు కలిగిన యువత కోసం, సాంకేతికత ఆధారంగా అభివృద్ధి చెందే సమాజంగా దీనిని రూపొందించాలని ఆయన సంకల్పించారు.

**సింగపూర్ సమీపంలో ప్రైవేట్ దీవి కొనుగోలు**

ఈ కలను నిజం చేసేందుకు బాలాజీ శ్రీనివాసన్ ఒక ప్రైవేట్ దీవిని బిట్‌కాయిన్ ద్వారా కొనుగోలు చేశారు. ఇది సింగపూర్‌కు సమీపంలో, మలేషియాలోని ఫారెస్ట్ సిటీ దగ్గర్లో ఉంది. ఇక్కడే ఇప్పుడు టెక్నాలజీ, ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'నెట్‌వర్క్ స్టేట్' ఏర్పాటవుతోంది.

**టెకీ ప్రపంచానికి స్వర్గధామం!**

ఇది ఒక దేశంగా మారుతుంది. కానీ ఇక్కడ సంప్రదాయబద్ధమైన ప్రభుత్వం, దాని నియంత్రణలు ఉండవు. ఇక్కడ పని పూర్తిగా ఆన్‌లైన్‌లో సాగుతుంది. జీవితం ఆరోగ్యపరంగా, సమాజంతో మమేకమైనదిగా ఉంటుంది. డెవలపర్లు, డిజిటల్ నోమాడ్స్ ఎక్కడ నుంచైనా పనిచేసేవారు.., క్రియేటర్లకు ఇది నిజంగా ఒక స్వర్గధామం లాంటిది.ప్రస్తుతం ఇక్కడ మూడు నెలల శిక్షణ శిబిరం జరుగుతోంది. ఇందులో టెక్నాలజీ నిపుణులు పాలుపంచుకుంటున్నారు. రోజూ ఉదయం వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, వివిధ కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు.

**"స్టాన్‌ఫోర్డ్ ఆన్ అన్ ఐలాండ్"**

ఈ ప్రాజెక్టుకు బాలాజీ పెట్టిన పేరు "స్టాన్‌ఫోర్డ్ ఆన్ అన్ ఐలాండ్" అంటే సముద్రం మధ్యలో ఉన్న స్టాన్‌ఫోర్డ్ లాంటి విద్యా, టెక్నాలజీ కేంద్రం. ఇది కేవలం ఉద్యోగ అవకాశాలకే కాదు, ఒక కొత్త జీవన పద్ధతికి, ఒక కొత్త సమాజ నిర్మాణానికి బీజం పడినట్టే.

**భారతీయుడి కల ప్రపంచాన్ని మార్చగలదా?**

ఒక భారతీయుడు ప్రైవేట్ దీవిలో టెక్నాలజీ ఆధారంగా దేశాన్ని నిర్మించడం ఒక అద్భుతమైన సాహసం. ఇది భవిష్యత్తులో ఎలా మారుతుంది అన్నది ఆసక్తికరమే కానీ, ఈ ప్రయత్నం ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపించే విధంగా ఉంది. టెక్నాలజీ, డిజిటల్ జీవనం, స్వేచ్ఛా ఆవరణం.. ఇవన్నీ కలిపి ఓ ప్రత్యేక దేశంగా మారుతున్న ఈ ప్రయత్నం భారతీయుల తెలివి, దూరదృష్టిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఉంది.

# పాకిస్తాన్‌ను ముందుంచి చైనా మనపై యుద్ధం చేస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సరిహద్దుల్లో రక్షణ బలగాలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు యుద్ధాలకు సాంకేతిక సన్నద్ధత ఆవశ్యకతపై భారత ఆర్మీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్. సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన FICCI సదస్సులో ఆయన మాట్లాడుతూ, సాంకేతికంగా పురోగమించిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

**మూడు దేశాలతో ఒకే సరిహద్దులో పోరాటం!**

"భారత్ ఒకేసారి మూడు శత్రుదేశాలతో పాకిస్తాన్, చైనా, టర్కీ వంటి దేశాలతో పోరాడిన అనుభవాన్ని కలిగి ఉంది" అని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ పేర్కొన్నారు. వీటిలో ముఖ్యంగా పాకిస్తాన్ , చైనాల మద్దతుతో భారత భద్రతకు అనేక ప్రమాదాలు ఎదురవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

**చైనాకు 'లైవ్ ల్యాబ్'గా పాకిస్తాన్**

జమ్మూకశ్మీర్‌లోని ఆపరేషన్ సింధు సందర్భంగా భారత సైన్యం ఎదుర్కొన్న పాక్ ఆధునిక ఆయుధాల్లో 81 శాతం చైనా పంపిన హార్డ్‌వేరే ఉపయోగించబడిందని రాహుల్ సింగ్ వెల్లడించారు. "పాకిస్తాన్ చైనాకు ఒక లైవ్ ల్యాబ్‌లా మారింది. చైనా ఆయుధాలను పరీక్షించుకోవడానికి పాకిస్తాన్‌ను వేదికగా వినియోగిస్తోంది" అని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. ఈ వ్యాఖ్యలు చైనా, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న సైనిక సహకారాన్ని, దాని వల్ల భారత్‌కు ఎదురవుతున్న భద్రతాపరమైన సవాళ్లను స్పష్టంగా సూచిస్తున్నాయి.

**టర్కీ సహకారం కూడా!**




పాకిస్తాన్‌కు టర్కీ కూడా మద్దతుగా వ్యవహరిస్తోందని, ఆయుధాలు, డ్రోన్లు, నిఘా సాంకేతికత వంటి అంశాల్లో తగిన సహకారం అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇది భారత్ ఎదుర్కొంటున్న బహుళ ముప్పులను తెలియజేస్తుంది.

**పటిష్టమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఆవశ్యకత**

భవిష్యత్తు యుద్ధాలు ఎక్కువగా టెక్నాలజీ ఆధారితంగా మారబోతున్న నేపథ్యంలో భారత్ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను మరింత పటిష్టంగా నిర్మించుకోవాలని జనరల్ రాహుల్ ఆర్. సింగ్ సూచించారు. "ఆకాశ మార్గం నుంచి వచ్చే ముప్పులను ముందే గుర్తించి ఎదుర్కొనే స్థాయికి మనం చేరుకోవాలి" అని ఆయన అన్నారు. ఇది ఆధునిక యుద్ధాల్లో వైమానిక రక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

**స్వదేశీ పరికరాలతో భద్రత – స్వావలంబన దిశగా**

స్వదేశీ ఆయుధాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశాలపై ఆధారపడకుండా స్వావలంబన దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని జనరల్ రాహుల్ ఆర్. సింగ్ ఉద్ఘాటించారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది.ఈ వ్యాఖ్యలు ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించి భారత సైన్యం ఎంతగా అప్రమత్తంగా ఉందో స్పష్టంగా సూచిస్తున్నాయి. చైనా, పాక్ మధ్య పెరుగుతున్న మిలిటరీ సహకారం పట్ల భారత రక్షణ శాఖ మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు దేశ భద్రతను పెంపొందించడానికి భారత్ తన రక్షణ వ్యవస్థలను నిరంతరం ఆధునీకరించాల్సిన అవసరం ఉంది.

# గాజాలో మానవత్వానికి అగ్నిపరీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్–గాజా మధ్య భీకర యుద్ధం కొనసాగుతుండగా.. గాజా ప్రజలు తీవ్ర మానవీయ సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నారు. కనీసం ఆహారం కోసం కూడా అష్టకష్టాలు పడుతున్న వేళ సహాయ కేంద్రాల వద్ద జరుగుతున్న కాల్పులు మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. తాజాగా ఓ మాజీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ చేసిన సంచలన ఆరోపణలు ఈ పరిస్థితికి కొత్త కోణాన్ని జోడించాయి.

**మహిళలు, చిన్నారులపై కూడా కాల్పులా?**

అమెరికా, ఇజ్రాయెల్ మద్దతుతో స్థాపించబడిన గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ గాజాలోని నిస్సహాయ ప్రజలకు ఆహారం అందించేందుకు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఈ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన మహిళలు, వృద్ధులు, పిల్లలపై కూడా భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారని సదరు కాంట్రాక్టర్ వెల్లడించారు. "ఆ ప్రజలు ఎవరికీ ముప్పు కలిగించలేదు. వారు ఆకలితో వచ్చారు. కానీ తిరిగిపోకుంటే కాల్చేస్తామన్న హెచ్చరికలతో వారిని పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**GHF వివరణ**

ఈ ఆరోపణలపై GHF స్పందిస్తూ వాటిని పూర్తిగా ఖండించింది. "పౌరులపై తాము ఎటువంటి దాడులు జరపలేదు. మేము ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాల ప్రకారం, కొంతమంది వ్యక్తులు అధిక ఆహారం అందుకోవాలన్న ఉద్దేశంతో సిబ్బందిపై ఆయుధాలతో దాడి చేయడానికి యత్నించారు. వారిని ఆపేందుకు మేము ఎదురుకాల్పులు చేపట్టాల్సి వచ్చింది" అని వారు వివరించారు. అయితే, ఈ కాల్పుల కారణంగా చిన్నారులు, వృద్ధులు గాయపడినట్లు వారు అంగీకరించారు. పలు ప్రాంతాల్లో ప్రజలు అధిక ఆహారం కోసం నిర్ణీత మార్గం కాకుండా పక్కదారుల్లోకి వెళ్తుండటంతో ఇజ్రాయెల్ సైన్యం వారిని నియంత్రించేందుకు కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం లేదని స్పష్టం చేస్తూ దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.



**ప్రాణాలకు భద్రత లేకుండా మారిన ఆహార యాత్ర**

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మధ్య గాజా ప్రజలు ఆహారం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి బయటకు రావాల్సి వస్తోంది. ప్రస్తుతం గాజాలోకి చేరుతున్న సాయం మొత్తం GHFకి చెందిన కేవలం నాలుగు పంపిణీ కేంద్రాలకే పరిమితమైంది. ఇవి ఇజ్రాయెల్ మిలిటరీ జోన్లలో ఉన్నందున సాధారణ పౌరులకు చేరుకోవడం అత్యంత కష్టంగా మారింది. అత్యల్ప సాయం మాత్రమే కొన్ని గ్రూపులకు చేరుతుండటంతో తీవ్ర తొక్కిసలాటలు జరుగుతున్నాయి. గాజాకు చెందిన మహమ్మద్ సాఖెర్ అనే పౌరుడు మాట్లాడుతూ "ప్రతిసారీ నా ముగ్గురు పిల్లలకు ఆహారం తీసుకురావడానికి బయలుదేరితే మా తలపై కాల్పులు జరుగుతున్నాయి. డ్రోన్లు మనల్ని వెనక్కి వెళ్లాలని హెచ్చరిస్తున్నాయి" అని మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు.

**మానవత్వానికి ఇదే పరీక్ష!**

ఈ ఉదంతాలు గాజాలో మానవ హక్కుల ఉల్లంఘనల తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. సాయం పేరుతోనే ప్రజలపై దాడులు జరిగితే, అది మానవత్వానికి తీరని అవమానంగా నిలుస్తుంది. అన్ని ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు, పారదర్శక నివేదికలు, మానవ హక్కుల పరిరక్షణ ఇప్పుడు అత్యవసరం. గాజా ప్రజల ఆకలి కేకలు ప్రపంచ మనసులను కదిలించాలి. సాయం పేరుతో వారి ప్రాణాలు తీసే దారుణానికి ముగింపు తెచ్చే దిశగా ప్రపంచ దేశాలు చొరవ చూపాలి.

# జడేజా డ్రామా అద్భుతం... ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజం తీవ్ర అసహనం!

- ఎడ్జ్ బాస్టన్ లో టీమిండియా-ఇంగ్లండ్ రెండో టెస్టు
- జడేజాపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ విమర్శలు
- బ్యాటింగ్ చేస్తూ కావాలనే సమయం వృథా చేశాడని ఆరోపణ
- స్పిన్‌కు అనుకూలంగా పిచ్‌ను దెబ్బతీశాడని ఘాటు వ్యాఖ్యలు
- జడేజా చేసింది పెద్ద డ్రామా అని, తాను కూడా అలాగే చేసేవాడినని ఎద్దేవా
- అంపైర్లు చూస్తూ ఉండిపోయారంటూ అసహనం వ్యక్తం చేసిన లాయిడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శిస్తుండటంతో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ డేవిడ్ లాయిడ్ భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాపై సంచలన ఆరోపణలు చేశాడు. జడేజా ఆట స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని, ఉద్దేశపూర్వకంగా సమయాన్ని వృథా చేయడమే కాకుండా పిచ్‌ను పాడుచేశాడని విమర్శించాడు.
రెండో రోజు ఆటలో జడేజా పదేపదే బ్రేకులు తీసుకోవడంపై లాయిడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "ఆట మొదలైన 15 నిమిషాలకే జడేజా డ్రింక్స్, మాత్రల కోసం ఆటను ఆపాడు. మరో 40 నిమిషాలకు మళ్లీ బ్రేక్ తీసుకున్నాడు. ఈ సమయంలో అంపైర్లు నిస్సహాయంగా నిలబడిపోయారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలి" అని అన్నాడు. అంతేకాకుండా, జడేజా తన బౌలింగ్‌కు అనుకూలంగా పిచ్‌ను దెబ్బతీశాడని లాయిడ్ ఆరోపించాడు. "జడేజా ఉదయం చేసిన డ్రామా అద్భుతంగా ఉంది. అతను ప్రతీ బంతి తర్వాత పిచ్‌ను బ్యాట్‌తో కొట్టడం, కాలితో రుద్దడం గమనించాను. ఇది చాలా డ్రై పిచ్. క్రమంగా ఇది స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. వెల్‌డన్ రవి.. నేను నీ స్థానంలో ఉన్నా అలాగే చేసేవాడిని" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత్ భారీ స్కోరు (587) సాధించి, ఇంగ్లండ్‌ను ఆరంభంలోనే దెబ్బతీయడంతోనే లాయిడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# టీమిండియా కెప్టెన్ ఈజీ క్యాచ్ మిస్.. గిల్ తలకు తగిలిన బంతి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్ బాస్టన్ టెస్టులో టీమిండియా కీలక క్యాచ్ మిస్ చేసి భారీ మూల్యం చెల్లిచుకుంటుంది. తొలి టెస్టులో చేసిన తప్పులనే ఎడ్జ్ బాస్టన్ లోనూ రిపీట్ చేస్తుంది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఎదురు దాడి చేస్తున్న సమయంలో కెప్టెన్ శుభమాన్ గిల్ ఈజీ క్యాచ్ మిస్ చేశాడు. మూడో రోజు ఆటలో భాగంగా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 37 ఓవర్ రెండో బంతిని జడేజా బౌలింగ్ లో బ్రూక్ గట్టిగా కట్ షాట్ కొట్టాడు. స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ క్యాచ్ పట్టడంలో విఫలమయ్యాడు. బంతిని సరిగా అంచనా వేయలేకపోయాడు. ఆలస్యంగా క్యాచ్ కోసం చేతులు చాచడంతో బంతి గిల్ తలకు తగిలింది. క్యాచ్ మిస్ కావడంతో పాటు గిల్ తలకు ఏమైనా ప్రమాదం జరిగిందా అని ఫిజియో వచ్చి చెక్ చేశారు. ఎలాంటి గాయం కాకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. అయితే క్యాచ్ మిస్ చేయడం టీమిండియాకు అతి పెద్ద మైనస్ గా మారింది. వచ్చిన ఛాన్స్ వినియోగించుకొని బ్రూక్ సెంచరీ దిశగా వెళు న్నాడు. మరో ఎండ్ లో స్మిత్ ఆకాశమే హద్దుగా చెలరేగుతూ 80 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. గిల్ మిస్ చేసిన క్యాచ్ మ్యాచ్ పై ఎంత ప్రభావం చూపుతుందో చూడాలి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మూడో రోజు లంచ్ సమయానికి ఇంగ్లాండ్ 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసి భారత్ కు ఛాలెంజ్ విసురుతుంది. క్రీజ్ లో బ్రూక్ (91), స్మిత్ (102) ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 338 పరుగులు వెనకబడి ఉంది. రెండో సెషన్ లో అటు కీలకం కానుంది. 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఇంగ్లాండ్ జట్టును హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్ ఆదుకుంటున్నారు.

# 80 బంతుల్లోనే స్మిత్ సెంచరీ.. ఆసక్తికరంగా ఎడ్జ్ బాస్టన్ టెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏకపక్షంగా మారుతుందనుకున్న ఎడ్జ్ బాస్టన్ టెస్ట్ ఆసక్తికరంగా మారింది. తొలి రెండు రోజులు భారత్ ఆధిపత్యం చూపించినా.. ఒక్క సెషన్ లో ఇంగ్లాండ్ దూకుడు ధాటికి టీమిండియా వెనకడుగు వేసింది. వికెట్ కీపర్ జెమీ స్మిత్, వైస్ కెప్టెన్ బ్రూక్ ఎదురు దాడికి దిగడంతో ఇంగ్లాండ్ పటిష్ట స్థితిలో నిలిచింది. స్మిత్ 80 బంతుల్లోనే సెంచరీ చేస్తే.. బ్రూక్ 91 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. మూడో రోజు లంచ్ సమయానికి ఇంగ్లాండ్ 5 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసి భారత్ కు ఛాలెంజ్ విసురుతుంది. క్రీజ్ లో బ్రూక్ (91), స్మిత్ (102) ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 338 పరుగులు వెనకబడి ఉంది. రెండో సెషన్ లో అటు కీలకం కానుంది. 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఇంగ్లాండ్ జట్టును హ్యారీ బ్రూక్, జెమీ స్మిత్ ఆదుకుంటున్నారు. ముఖ్యంగా స్మిత్ టీ20 శైలిలో చెలరేగుతూ పరుగుల వరద పారించాడు. ప్రసిద్ కృష్ణను టార్గెట్ చేసి బౌండరీల వర్షం కురిపించాడు. వీరిద్దరూ భారత బౌలర్లపై ఎదురు దాడికి దిగడంతో ఇంగ్లాండ్ మూడో రోజు రెండో సెషన్ లో టీమిండియాపై ఆధిపత్యం చూపించింది. వీరిద్దరూ 6 వికెట్ కు అజేయంగా 165 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో స్మిత్ హాఫ్ సెంచరీతో పాటు తన సెంచరీ మార్క్ కూడా అందుకున్నాడు. మరోవైపు బ్రూక్ (91) తనదైన శైలిలో చెలరేగాడు. 77 పరుగులకు మూడు వికెట్లతో ఓవర్ నైట్ స్కోర్ తో మూడో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్.. ఆకాష్ దీప్ వేసిన తొలి ఓవర్లోనే ఒక ఫోర్ తో ఆరు పరుగులు రాబట్టింది. అయితే ఆ తర్వాత సిరాజ్ వేసిన 22 ఓవర్ లో ఇంగ్లాండ్ కు బిగ్ షాగింది. మూడో బంతిని లెగ్ సైడ్ కు దూరంగా విసిరాడు. రూట్ ఈ బంతిని కదిలించుకోవడంతో వికెట్ కీపర్ పంత్ కు క్యాచ్ వెళ్ళింది. రూట్ తన షాట్ సెల్కషన్ కారణంగానే ఈ వికెట్ పోగొట్టుకున్నట్టు తెలుస్తుంది. ఆ తర్వాత బంతికే ఒక అద్భుతమైన ఎక్స్ ట్రా బౌన్సర్ తో స్టోక్స్ ను బోల్తా కొట్టించాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 587 పరుగుల భారీ స్కోర్ చేసింది.

# సౌత్ (Vs) నార్త్: దర్శకుల మధ్యనే అసలు పోటీ?



మీనాక్షి చౌదరి చీర లుక్‌లో మెరిసింది








కృతి శెట్టి సొగసైన చీర లుక్‌లో మెరిసింది

ఇటీవలి కాలంలో బాలీవుడ్ దర్శకుల క్రియేటివిటీపై సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. రీమేక్‌లపై ఆధారపడుతున్న బాలీవుడ్ కి సక్సెస్ కరువవ్వడంతో సినీదిగ్గజాల్లో మేథోమథనం మొదలైంది. ఇందులో ప్రధానంగా దర్శకుల వైపే అన్ని వేళ్లు చూపిస్తున్నాయి. దర్శకరచయితలు సరైన కంటెంట్ ని క్రియేట్ చేయలేకపోవడం వల్లనే అసలు సమస్య తలెత్తుతోందని చాలా మంది బహిరంగంగా విమర్శించారు. ఇలాంటి సమయంలో ఒక సౌత్ అగ్ర దర్శకుడి సినిమా, ఒక నార్త్ అగ్ర దర్శకుడి సినిమాతో పోటీపడబోతోంది. ఇది హీరోలను మించి ఆ సినిమాలకు కెప్టెన్సీ చేపట్టిన దర్శకులనే ఫోకస్ చేస్తోంది. లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన కూలీ, అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన %-%వార్ 2%-% చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగనున్నాయి. ఈ రెండు సినిమాల్లో ఏది బెస్ట్ అవుతుంది? అన్నదానిపై చాలా ఆసక్తి నెలకొంది. కూలీ చిత్రంలో రజనీకాంత్, నాగార్జున లాంటి పెద్ద స్టార్లు నటించినా కానీ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పనితనం గురించే ఎక్కువ ముచ్చట సాగుతోంది. లోకేష్ ఇప్పటికే స్క్రీన్ ప్లే మాస్టర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్రిప్పింగ్ గా స్క్రీన్ ప్లేలను మలచడంలో సీట్ ఎడ్జ్ థ్రిల్లర్లను రూపొందించడంలో స్పెషలిస్ట్ అన్న ప్రశంసలు అందుకున్నాడు. అదే సమయంలో హృతిక్, ఎన్టీఆర్ లాంటి స్టార్లతో - వార్ 2 - తెరకెక్కిస్తున్న అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్ర లాంటి కాస్ట్ ఫెయిల్యూర్ సినిమా తీసాడు. రొటీన్ స్టఫ్ తో చాలా విమర్శల్ని ఎదుర్కొన్నాడు. అయితే అతడు ఎక్కువగా మీడియాలో ఫోకస్ అవుతుండటంతో భారీ కాస్టింగ్ సినిమాతో ఏమేరకు పనితనం చూపిస్తాడు? అన్నది కూడా ఆసక్తిగా మారింది. కూలీ VS వార్ 2 బాక్సాఫీస్ వార్ లో విన్నర్ ఎవరు? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. ఈ రెండు చిత్రాలు భారీ క్రేజుతో ఆగస్టులో ఒకే తేదీకి రిలీజ్ బరిలోకి దిగుతున్నాయి. దీంతో ఇది ఒక సౌత్ దర్శకుడికి, నార్త్ దర్శకుడికి మధ్య పోటీ మాత్రమేనన్న చర్చకు తెర తీసింది. లోకేష్ కనగరాజ్ ఉత్తముడా? అయాన్ ముఖర్జీ ఉత్తముడా? అన్నది తేలాల్సి ఉంటుంది. అసలు సౌత్ లో క్రియేటివిటీ ఉందా? నార్త్ లో క్రియేటివిటీ ఉందా? అనేది కూడా తేలే సమయం ఆసన్నమైందన్న ముచ్చటా సాగుతోంది. ఆగస్ట్ 14 డి డే.. ఆరోజు తేల్తుంది ఎవరి సత్తా ఎంత?

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com